నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
బుధవారం | మార్చి 19, 2025 | www.navatelangana.com

జిజిహెచ్ డైట్‌లో అనుకున్నదే సాధించారు



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (జిజిహెచ్) లో డైట్ టెండర్లకు గత సంవత్సరము జులైలో వేసిన టెండర్‌ను ఎట్టకేలకు ముగించుకున్నారు. అందులో ఎన్నో అవంతరాలు ఏర్పడినా, ఎన్నో రకాల సమస్యలు ఏర్పడినా అధికారులు, డైట్ టెండర్‌దారులు అనుకున్నదే సాధించేందుకు తొమ్మిది నెలల సమయం పట్టిందని మిగతా టెండర్ దారులు ఆరోపిస్తున్నారు. అధికారుల సహకారంతో గతంలో నిర్వహించిన వారికే డైట్ టెండర్లు దక్కడంపై అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో డైట్ టెండర్‌లు పూర్తయినట్టు ఆస్పత్రి ఇన్‌చార్జి ఏడీ డాక్టర్ రాజశేఖర్ తెలిపారు.

గంజాయి సేవిస్తున్న ముగ్గురి అరెస్ట్



నవతెలంగాణ-డిచ్‌పల్లి

గంజాయి సేవిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసి వారి నుంచి గంజాయి, ద్విచక్ర వాహనం,సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు డిచ్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కే మల్లేష్ తెలిపారు. మంగళవారం రాత్రి విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. డిచ్ పల్లి ఎస్ హెచ్ ఓ మోహమ్మద్ షరీఫ్ తన పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా సీఎంసి చౌరస్తా దగ్గర చిక్కలపల్లి శ్రీకాంత్ దగ్గర 40 గ్రా. గంజాయి, ఒక సెల్ ఫోన్, దర్పాషి నరేష్ నుంచి కూడా 40 గ్రాముల గంజాయి, ఒక సెల్ ఫోన్, ఒక మోటార్ సైకిల్ ని స్వాధీనం చేసుకుని విచారించగా వీరిద్దరూ నిజామాబాద్ దగ్గర్లో గల గుండారం గ్రామంలోని ఒక రైస్ మిల్ లో పనిచేసే బీహార్ కు చెందిన అరుణ్ సర్దార్ అనే వ్యక్తి దగ్గర నుంచి గంజాయి కొనుగోలు చేసినట్లు తెలిపారు. తర్వాత అరుణ్ కూడా పట్టుకొని విచారించగా అతని దగ్గర కూడా 60 గ్రాముల గంజాయి, ఒక సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసినందున లబ్ధిదారులు త్వరితగతన ఇండ్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. మంగళవారం కలెక్టర్ జైతాపూర్ గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించి.. గ్రామంలో ఇల్లు లేని 128 మందిని లబ్ధిదారులను గుర్తించగా ఇందులో 25 మంది మాత్రమే ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించడం, మిగతావారు పనులు ప్రారంభించకపోవడానికి కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగతావారు కూడా లబ్ధిదారు పక్కగా ఇల్లు కట్టుకోవాలని అన్నారు. పూర్తిస్థాయిలో కట్టుకున్న లబ్దిదారులు ఇండ్లను ప్రారంభించుకోవాలని ఆయన సూచించారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని లబ్ధిదారులు వారి సేవలను వినియోగించుకోవాలన్నారు.

ఎండాకాలం వస్తున్నందున తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఎడపల్లి మండల కేంద్రంలో గల తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం, తాగునీటి వసతి విషయమై స్థానిక ప్రధాన ఆచార్యులు గంగా శంకర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలు సమయం దగ్గర పడుతున్నందున స్థానిక ఉపాధ్యాయ బృందం బాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 100కు 100 శాతం పాసయ్యే విధంగా ఉపాధ్యాయులకు కృషి చేసిన బాధ్యత ఉందని అన్నారు. అలాగే ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రస్తుతం జరుగుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు బాలికల పట్ల ప్రత్యేక కృషి కనబడుతున్నందున ఉపాధ్యాయ బృందాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతు రాజీవ్ గాంధీ అభినందించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ దాన్వాల్, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీఓ మన్మోహన్ శాస్త్రి, టీఎస్ ఆర్‌జెసి పాఠశాల కళాశాల ప్రధాన చార్యులు గంగా శంకర్, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు జైతాపూర్ గ్రామపంచాయతీ, కార్యదర్శి నగేష్, అధికారులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఈడ్చుకెళ్లారు..











- కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల ఆందోళన ఉద్రిక్తం
- శాంతియుతంగా నిరసన చేస్తున్న సీఐటీయూ, సీపీఐ(ఎం) నాయకులతో పాటు అంగన్‌వాడీలను ఈడ్చుకుంటూ తీసుకెళ్లి అరెస్ట్
- బూతులు తిడుతూ భయబ్రాంతులకు గురి చేసిన పోలీసులు
- కలెక్టర్ వాహనం అడ్డగింత.. తమ సమస్యలు విన్నవించిన అంగన్‌వాడీలు
- రెండు రోజుల అంగన్‌వాడీల ఆందోళనలు విజయవంతం





కలెక్టరేట్ రెండు గేట్ల ఎదుట బైటాయించిన అంగన్‌వాడీలు, సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అంగన్‌వాడీ వ్యవస్థ ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేయొద్దని 48 గంటల ఆందోళనల్లో భాగంగా కలెక్టరేట్‌లు అంగన్‌వాడీల ధర్నాతో దద్దరిల్లాయి. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రెండో రోజు మంగళవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. నిజామాబాద్‌లోని కలెక్టరేట్ గేట్ ఎదుట అంగన్‌వాడీలు, సీఐటీయూ నాయకులు.. వీరికి మద్దతుగా సీపీఐ(ఎం) నాయకులు బైటాయించారు. ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేయొద్దంటూ నినాదాలు చేశారు. ఉదయం 9 గంటల సమయంలో కలెక్టరేట్‌కు చేరుకొని ఉద్యోగులు ఎవరూ లోనికి వెళ్లకుండా కలెక్టరేట్ గేట్లకు అడ్డంగా కూర్చొని నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. కాగా సమాచారం అందు కున్న పోలీసులు.. అంగన్‌వాడీ కార్యకర్తలకు బెదిరింపులకు పాల్పడ్డారు. శాంతి యుతంగా ఆందోళన చేపడుతుంటే.. వీడియో రికార్డింగ్ చేస్తున్నామని, అందరిపై కేసులు పెట్టి ఉద్యోగాలు లేకుండా చేస్తామని బెదిరించడం గమనార్హం.

దీంతో పాటు సీఐటీయూ నాయకులను, సీపీఐ(ఎం) నాయకులతో పోలీసులు దౌర్జన్యంగా ప్రవర్తించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబును, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్‌తో పాటు జిల్లా అధ్యక్షులు శంకర్‌గౌడ్‌ను, ఉపాధ్యక్షులు నన్నేసాబ్‌ను, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి స్వర్ణ, జిల్లా కోశాధికారి చంద్రకళ, జిల్లా నాయకులు వాణి తదితరులతోపాటు ముఖ్య నాయకులను అరెస్టు చేసి నగరంలోని నాలుగో టౌను, ఆరవ టౌన్‌లలో నిర్బంధించారు. వారిని విడుదల చేసే వరకు కలెక్టరేట్ నుంచి కదలబోమని అంగన్‌వాడీలు భీష్మించుకొని కూర్చున్నారు. సుమారు 11.30 గంటల సమయంలో కలెక్టర్ తన వాహనంలో బయటకు వస్తుండగా.. అంగన్‌వాడీలు అడ్డుకున్నారు. దీంతో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కారు దిగి అంగన్‌వాడీలతో మాట్లాడారు. తమ సమస్యలపై చర్చించి పరిష్కరిస్తా మని హామీ ఇవ్వడంతో పాటు అరెస్టు చేసిన నాయకు లను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో అంగన్‌వాడీలు శాంతించారు. అనంతరం అరెస్టు అయిన నాయకులు విడుదల అయ్యేంతవరకు అంగన్వాడీ కార్యకర్తలందరూ కలెక్టరేట్ వద్దనే ఉన్నారు. నాయకులను విడుదల చేయడంతో వారు ఆందోళన విరమించారు.

అంతకుముందు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు రమేశ్‌బాబు మాట్లాడారు. తమ సమస్యల పరిష్కారం అనేక మార్లు ప్రభుత్వానికి జిల్లా అధికారులకు విన్నవించుకున్నప్పటికీ అంగన్వాడీల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించటంతోటే 15 నెలల అనంతరం ఓపిక నశించిన అంగన్వాడీ కార్యకర్తలు శాంతియుత నిరసనకు బడ్జెట్ సమావేశాల సందర్భంగా నైనా ప్రభుత్వం నిర్దిష్ట హామీని ఇవ్వాలని ఆందోళన చేపట్టినట్టు తెలిపారు. ఒకవైపు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు కేటాయించే బడ్జెట్ను ప్రతి సంవత్సరం తగ్గిస్తూ ఐసిడిఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసే పద్ధతుల్లో పీఎం శ్రీ పథకాన్ని తీసుకొచ్చారని పాటు నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని తద్వారా అంగన్వాడీ ఉద్యోగుల భద్రతకే ముప్పు వాటిలో విధానం కొనసాగుతుందని అందువల్ల దాన్ని రద్దు చేయాలని చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దేవగంగు, జిల్లా నాయకులు మంగాదేవి, శివరాజమ్మ, జ్యోతి, గోదావరి, జగదాంబ, సందీప, సవిత, సునీత సిఐటియు నాయకులు ఈవీఎల్ నారాయణ, మోహన్, వేషాల గంగాధర్‌తో పాటు వందలాది మంది అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.



అంగన్‌వాడీలతో మాట్లాడుతున్న కలెక్టర్



నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలిస్తుంటే బస్ ఎదుట ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు

ఎండలో మేముంటే.. ఏసీలో మీరా..?

కామారెడ్డి : కాగా కామారెడ్డిలో కలెక్టరేట్ ఎదుట పెద్దఎత్తున అంగన్‌వాడీలు ఆందోళన చేపట్టారు. అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు సురేష్ గొండ, సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, నాయకులు కొత్త నర్సింలు, రాజనర్సులు అంగన్‌వాడీలతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లేందుకు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. 'ఎండలో మేముంటే ఏసిలో మీరా' అంటూ అంగన్‌వాడీలు నినాదాలు చేశారు. దీంతో రూరల్ సీఐ రామన్ అధికారులను పిలిపిస్తామని చెప్పారు. అనంతరం అదనపు (రెవెన్యూ) కలెక్టర్ విక్టర్, ఐసిడిఎస్ పిడి ప్రమీల ఏఎస్పీ చైతన్యరెడ్డి అంగన్‌వాడీల వద్దకు వచ్చి వారి సమస్యలను పూర్తిగా తెలుసుకున్నారు. అనంతరం అదనపు కలెక్టర్ విక్టర్, ఐసిడిఎస్ పిడి ప్రమీల మాట్లాడుతూ 23 డిమాండ్లలో తమ పరిధిలో ఉన్న డిమాండ్లను పరిష్కరిస్తామని మిగిలిన వాటిని పరిష్కరించేందుకు ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ప్రభుత్వం తమకు అప్పగించిన విధులను నిర్వహించేందుకు వెళ్లిన సమయంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు వచ్చి తాము సెంటర్లలో లేమనే సాకుతో ఆరోజు ఆబ్సెంట్ వేస్తున్నారని అధికారులకు వివరించారు. ఆ పనులకు వెళ్లే ముందు మీ పై అధికారులకు సమాచారం ఇచ్చి వెళ్లాలని, అప్పటికీ ఇబ్బందులకు గురి చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ సెక్టార్ల లీడర్లు బి లక్ష్మి, సునంద, సునీత, దేవకరణ, ఆర్ అనసూయ, సురేఖ, ఇందిరా, లలిత, విజయ, యాదమ్మ, విజయ లతో పాటు సుమారు 800 మంది అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



కామారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీలు

పిల్లల కిడ్నాప్‌కు యత్నం

- టీచర్ అప్రమత్తతో పారిపోయిన దుండగులు
- కామారెడ్డి హౌసింగ్ బోర్డ్ లో ఘటన



ట్యూషన్ టీచర్ దించినట్టు వైరల్ అవుతున్న ఫొటో

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో పిల్లలను కిడ్నాప్ చేసేందుకు ఇద్దరు వ్యక్తులు ప్రయత్నించగా ట్యూషన్ టీచర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో దుండగులు పారిపోయారు. వివరాల్లోకి వెళ్తే.. హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఒక ఇంట్లో పిల్లలకు ట్యూషన్ చెప్తుండగా ఇద్దరు యువకులు వచ్చి ఇద్దరు పిల్లలను వారి తండ్రి తీసుకు రమ్మన్నాడని చెప్పారు. టీచర్ నమ్మక వారి తండ్రితో మాటాడించమని చెప్పడంతో.. దుండగులు వారి ఫోన్‌తో ఓ వ్యక్తికి ఫోన్ చేసి మాట్లాడించి తాను ఫంక్షన్‌లో ఉన్నానని, రాలేనని పిల్లలను పంపించాలని చెప్పాడు. అనుమానం వచ్చిన టీచర్ వెంటనే ఆ పిల్లల తల్లికి ఫోన్ చేయగా మేము ఎవరిని పంపించలేదని తాము ఎలాంటి ఫంక్షన్‌కు వెళ్లలేదని చెప్పడంతో.. కిడ్నాపర్‌లు అక్కడి నుంచి పరార్ అయ్యారు. ప్రస్తుతం ఆ చుట్టుపక్కల ఉన్న సిసి కెమెరాలను పరిశీలిస్తున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. ఎవరైనా తమ పిల్లలను బయటకు పంపించవద్దని, పాఠశాలలకు, ట్యూషన్లకు పంపిన జాగ్రత్తగా ఉండాలని ఆ స్థానికులు పలువురికి సూచిస్తున్నారు.

అనాథ వృద్ధులను వృద్ధాశ్రమంలో చేర్పించాలి

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



వృద్ధుల ఆశ్రమం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రభుత్వం, రెడ్ క్రాస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అనాథ వృద్ధుల కోసం డిచ్ పల్లి మండలంలోని రాంపూర్ డి గ్రామంలో వృద్ధాశ్రమం అందుబాటులోకి తీసుకొచ్చినట్టు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా అనాథ వృద్ధులను గమనిస్తే రాంపూర్‌కు తీసుకురావాలని, ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు, అందుబాటులో ఉంటే ఆరోగ్య సంబంధిత ఫైల్, సంబంధిత గ్రామపంచాయతీ నుండి అనాథ వృద్ధులే అని ధ్రువీకరణ పత్రం, వృద్ధులను వృద్ధాశ్రమంలో చేర్పించే వారి పూర్తి వివరాలు, మొబైల్ నెంబర్ తో దరఖాస్తు చేయవచ్చని అన్నారు. వృద్ధాశ్రమంలో చేరే వారు 60 ఏళ్ల పైబడి, స్వస్థతతో ఉండి వారి పనులు వారు చేసుకునే విధంగా ఉండాలన్నారు. పై వివరములతో జిల్లా వృద్ధుల, శిశు సంక్షేమ అధికారి కార్యాలయం లో గాని ,రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం, ఖలీల్ వాడి లో లేదా రాంపూర్ లోని ఓల్డ్ ఏజ్ హోమ్ ను సంప్రదించి వృద్ధులను ఆశ్రమంలో చేర్పించవచ్చని అన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ (9849933300), రెడ్ క్రాస్ పి ఆర్ ఓ (8688887004), ఓల్డ్ ఏజ్ హోమ్ కో ఆర్డినేటర్ (9618844461) లను సంప్ర దించవచ్చని వివరించారు.

సాంగ్లీలో పలికే పసుపు ధర నిజామాబాద్‌లో ఎందుకు రావట్లేదు..?

- వ్యాపారులే జిమ్మిక్కులు చేస్తున్నారు
- ఆధారాలతో సహా చూపించిన పసుపు రైతులు, రైతు సంఘాల నాయకులు
- రైతులతో, వ్యాపారులతో, నాయకులతో అధికారుల సమావేశం



పసుపు పంట పరిశీలిస్తున్న రైతు నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పసుపు పంటకు సాంగ్లీలో పలికుతున్న ధర.. నిజామాబాద్ మార్కెట్ యార్డులో ఎందకు పలకడం లేదని పలువురు ప్రశ్నించారు. పసుపు ధర నిలకడగా ఎందుకు ఉండడం లేదని అంశంపై మార్కెట్ కమిటీ చైర్మన్ ఛాంబర్‌లో మంగళవారం మార్కెట్ కమిటీ అధికారులు, అడిషనల్ కలెక్టర్, జాయింట్ డైరెక్టర్ కొనుగోలుదారులు, కమీషన్ వ్యాపారులు, తెలంగాణ రాష్ట్ర విత్తన సంస్థ చైర్ పర్సన్ అన్వేష్ రెడ్డి, రైతు సంఘాల నాయకులు, రైతుల సమక్షంలో జాయింట్ మీటింగ్ నిర్వహించారు. వ్యాపార సంఘ ప్రతినిధులు అంతర్జాతీయంగా డిమాండ్ సప్లై ధర నిర్ణయించబడుతుందని తాము ధర తగ్గించడం కానీ, ఎక్కువ చేయడం కాని తమ చేతుల్లో ఉండదని.. కానీ తమపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. రైతులు తెచ్చే పసుపు తేమ శాతం ఎ క్కువ ఉండడంతో (పచ్చి పసుపు) ధర తగ్గుతుందని తెలిపారు.

దీంతో రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్లో వ్యాపారుల సిండికేట్ తో కృత్రిమంగా ధర తగ్గిస్తున్నారని వీటికి ఆధారాలు సాంగ్లీ మార్కెట్‌కు నిజామాబాద్ ప్రాంత రైతులు సాంగ్లీ మార్కెట్‌కు తీసుకువెళ్లి అమ్ముకున్న రైతుకు వచ్చిన రేటు.. అదే రోజు నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్లో అమ్ముకున్న రైతులకు వచ్చిన రేటును ఆధారాలతో సహా చూయించారు. అదే విధంగా వన్నెల్(బి) గ్రామానికి వ్యాపారులు వచ్చి రూ.13,800, 13,500 ధరతో పసుపు కొనుగోలు చేసిన రైతుల వివరాలు ఫోన్ నెంబర్లుతో సహా జాయింట్ కలెక్టర్‌కు అందజేశారు. మరి ఈ రేటుకు నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ రేటుకు రెండు మూడు వేల రూపాయలు ఎందుకు తగ్గిందని ప్రశ్నించడంతో వ్యాపారుల వద్ద జవాబు లేని స్థితిని ఎదుర్కొన్నారు.

నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కు 30 వేల బస్తాల పసుపు వస్తే అందులో 350 బస్తాలకు ధర ఎక్కువ పలికితే, తక్కువ ధర వచ్చిన ధరను ప్రచారంలోకి రానీయకుండా వ్యాపార వర్గాలు ప్రయత్నిస్తున్నాయని, దీంతో ధర ఎక్కువ ఉందని పసుపును రైతులు తీసుకొస్తే తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారని అన్నారు.

అంతేకాకుండా జాయింట్ కలెక్టర్ సమక్షంలో పసుపు కుప్పలని పరిశీలిద్దామని ప్రతిపాదించగా వ్యాపారులు.. అధికారులు.. రైతు సంఘం నాయకులందరి సమక్షంలో కుప్పలు పరిశీలించగా 90 శాతం ఎండిన పసుపు కుప్పలు కనిపించాయని ఐదు పది శాతం కుప్పల్లో కొంత తేమశాతం ఎక్కువ ఉన్న పసుపు కుప్పలు కనిపించడం గమనార్హం. ఈ సందర్భంగా సుంకేట్ అన్వేష్ రెడ్డి, వి. ప్రభాకర్ మాట్లాడుతూ తేమశాతం వెంటనే గుర్తించే పరికరాన్ని (యంత్రాన్ని) మార్కెట్ అధికారులు తెప్పించి నిర్ధారించాలని, అట్లాగే సాంగ్లీ మార్కెట్ ను, ఎర్రోడ్ మార్కెట్‌ను సంయుక్తంగా పరిశీలించి వాస్తవాలు సేకరించి తగు జాగ్రత్త తీసుకోవాలని ప్రతిపాదించారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ ఆవరణలోనే కోల్డ్ స్టోరేజీలని ఏర్పాటు చేసి రైతులు కోల్డ్ స్టోరేజీలో తమ స్టాకు పెట్టుకున్నా రైతులకు 80 శాతం ఆరు మాసాల గాను వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వాలని, ఆరు మాసాల తర్వాత పసుపు ధర రాకుంటే కంటిన్యూ చేస్తే రూపాయి మిత్తి చొప్పున తీసుకోవల్సిన విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.



సమావేశం నిర్వహించిన అధికారులు

పశువులకు అందని చికిత్స

- ఇన్‌చార్జి వైద్యుల కేటాయింపుతో ఖాళీ కుర్చీలే దర్శనం



పశువైద్య ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న కుర్చీ



నవతెలంగాణ-మద్నూర్

కామారెడ్డి జిల్లా కేంద్రానికి దాదాపు 110 కిలోమీటర్ల మారుమూల ప్రాంతమైన మద్నూర్ మండలంలో గల పశువైద్యశాలలో చికిత్సలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇన్చార్జ్ వైద్యులను నియమించింది. ఇన్చార్జి వైద్యులు వైద్య చికిత్సలో పాల్గొనకపోవడంతో దవాఖానాల్లో డాక్టర్లు లేక ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయి. దీంతో మండలంలో పశువులకు సరైన చికిత్సలు అందడం లేదని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువైద్యశాలల్లో వైద్యుల పోస్టులు ఖాళీగా ఉండడం ఇన్చార్జి వైద్యులను నియమించినప్పటికీ ఇన్చార్జి డాక్టర్లు ఎప్పుడు కనిపించడం లేదని పశువులదారుల్లో ఆవేదన వ్యక్తం అవుతుంది.

మద్నూర్ మండల కేంద్రంతో పాటు మేనూరు పశు వైద్యశాలలో ఇన్చార్జి డాక్టర్లను ప్రభుత్వం నియమించింది. కానీ వారికున్న ఇతర బాధ్యతల వల్ల ఇక్కడికి రాలేకపోతున్నారు. దీంతో పశువైద్యశాలల్లో ఎప్పుడు చూసినా కిందిస్థాయి సిబ్బంది పశువులకు చికిత్సలు అందిస్తున్న దృశ్యాలే కనిపిస్తున్నాయి. పశువులకు అందవలసిన సరైన చికిత్సలు వైద్యులు లేక అందడం లేదని ఆరోపణలు పశువుల దారుల్లో వ్యక్తం అవుతున్నాయి. ఈ ప్రాంతంలో ఇన్‌చార్జి పశువైద్యులను నియ మించినప్పటికీ వారి విధులు సక్రమంగా నిర్వర్తిస్తున్నారా లేదా అనే దానిపై జిల్లా పశువైద్యాధికారులు నిఘా పెట్టడం లేదని విమర్శలు పశువులదారుల్లో వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెగ్యులర్ పశువైద్యులను నియమించి స్థానికంగా ఉన్న పశువులకు వైద్య చికిత్సలు సకాలంలో అందేలా చూడాలని పాడి రైతులు కోరుతున్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతులు పరిశీలన

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని చేంగల్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ ఆధారిత తరగతులను మండల విద్యాధికారి స్వామి మంగళవారం పరిశీలించారు. ఈ తరగతులు మూడవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు అందులో సీ గ్రేడ్ లో ఉన్న విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, గణితం అంశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎంఈఓ స్వామి అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, విజయలక్ష్మి, గీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తరగతులు పరిశీలిస్తున్న విద్యాధికారి స్వామి

ఏజీఎల్ ఫీడర్‌కు బ్రేకర్ బిగింపు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్ పల్లి మండలంలోని దూస్గాం గ్రామంలోని 33/11 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో బ్రేకర్ ను టిజి ఎన్‌పిడిసిఎల్‌డిఈ ఉత్తం జాడే మంగళవారం పలువురితో కలిసి ప్రారంబించారు. సబ్ స్టేషన్ లో సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో నడిమితాండ ఏజీఎల్ ఫీడర్‌కు బ్రేకర్ ఏర్పాటు చేసి డిఈ చేతుల మీదుగా ప్రారంభించినట్లు విద్యుత్ శాఖ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ బ్రేకర్ ఏర్పాటు ద్వారా రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఏ డి శ్రీనివాస్, ఏ ఈ గంగారం, లైన్మెన్ స్వామి దాస్, రవీందర్, నరేష్, ఖాజా మాజీ ఉపసర్పంచ్, విడిసి సభ్యులు పాల్గొన్నారు.



బ్రేకర్ బిగించిన అధికారులు

భయాన్ని వీడి పరీక్షలకు హాజరుకండి

- పదవ తరగతి విద్యార్థులకు సూచించిన ఎంఈఓ

నవతెలంగాణ-బాల్కొండ

పదవ తరగతి విద్యార్థులు భయాన్ని వీడి వార్షిక పరీక్షలకు హాజరు అవ్వాలని ఎంఈఓ బట్టు రాజేశ్వర్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే 88 మంది విద్యార్థులకు మంగళవారం పరీక్ష ప్యాడ్లతో పాటు, హాల్ టికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయ బృందం, పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

ఈద్గా వద్ద పారిశుధ్య పనులు పరిశీలన

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ మండలకేంద్రంలోని ఈద్గా వద్ద పారిశుధ్య పనులను మంగళవారం గ్రామపంచాయతీ సిబ్బంది, మర్కస్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈనెల ఆఖరున జరిగే పవిత్ర రంజాన్ పండుగ ప్రత్యేక ప్రార్థనల కోసం ఎలాంటి అవంతరాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రజనీ కాంత్ రెడ్డి, మర్కస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ షాహిద్, సభ్యులు సయ్యద్ షంషుద్దీన్, షోయబ్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మజారుద్దీన్, ఇమ్రాన్ ఖాన్, ఖాజి ఫయాజ్ అన్సారి,యునుస్, సయ్యద్ రియాజ్, జావిద్ పాల్గొన్నారు.

భూ కబ్జాదారుల నుండి కాపాడాలని నిరసన



నిరసనలో పాల్గొన్న బాధితులు

నవతెలంగాణ-ఆర్మూర్.

మున్సిపాలిటీ పరిధిలో టీచర్స్ కాలనీలో గతంలో ఉపాధ్యాయులు రూపాయి రూపాయి కూడా గట్టుకొని డబ్బులు జమచేసి లేఅవుట్ ఉన్న భూమిలో ప్లాట్లను కొనుగోలు చేసినట్లు భూ బాధితులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా భూ బాధితులు, బిజెపి అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్ మాట్లాడుతూ... ఈ ప్లాట్లను కొందరు అక్రమంగా భూ కబ్జాలను చేసి అమ్మివేస్తున్నారన్నారు. కబ్జాదారులు లేఅవుట్ నెంబర్ 388/83లోని 74 మరియు 89 ప్లాటులు కబ్జా అవుతున్న విషయాన్ని గత సంవత్సరం ఇదే నెలలో మున్సిపల్ కమిషనర్ కు తెలిపినప్పటికీ పట్టించుకోలేదని అన్నారు. మళ్లీ మరోసారి కబ్జా అయిన ప్లాట్లను కాపాడాలని కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చినట్టు తెలిపారు. కానీ వారు స్పందించకపోవడంతో ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు ఉన్నప్పటికీ అధికారాన్ని దుర్వినియోగ పర్చకుండా శాంతియుతంగా అర్జీలు పెట్టుకొని న్యాయం చేయమని కోరిన న్యాయం చేయకపోవడంతో నిరసన చేపట్టామన్నారు. ఎంపీ అరవింద్ , ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఎమ్మెల్సీలు ఈ విషయంలో స్పందించక ముందే సంబంధిత అధికారులు స్పందించి న్యాయం చేయాలని, న్యాయం చేసే వరకు ఈ నిరసన విరమించేది లేదని అన్నారు.

పోలీసుల విధులకు ఆటంకపరిచిన వ్యక్తికి రెండు రోజుల జైలు

- డయల్ 100కు కాల్‌చేసినందుకు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని ఐదవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అనేకసార్లు డయల్ 100కు కాల్ చేసి పోలీసుల విధులకు ఆటంకం పరచడంతో రెండు రోజుల జైలు శిక్ష పడిందని ఐదవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగాధర్ మంగళవారం తెలిపారు. ఎస్సై గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 17న 5వ పోలీస్ స్టేషన్ పరిధిలో నిజాంకాలనీకి చెందిన షేక్ మోసిన్ అనే వ్యక్తి అనేకసార్లు డయల్ 100కు ఫోన్ చేయగా కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. అనంతరం కోర్టులో హాజరు పరచగా ఆ వ్యక్తికి రెండు రోజులపాటు జైలు శిక్ష పడిందని ఎస్ఐ తెలిపారు. అలాగే ఐదవ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించగా ముప్కాల్ మండలంలోని సిర్పూర్ గ్రామానికి చెందిన షేక్ శంషుద్దీన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తికి రెండు రోజులపాటు జైలు శిక్ష పడిందని ఎస్ఐ గంగాధర్ తెలిపారు.

ఏడవ రోజు నిరసన దీక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్

వర్గీకరణ మీద సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అసెంబ్లీలో చట్టంగా తేవాలని డిమాండ్‌తో జరుగుతున్న నిరసన దీక్షలు మంగళవారానికి 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు సరికెల పోశెట్టి, ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాట్లాడుతూ.. ఆగస్టు ఒకటిన సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఒకవైపు స్వాగతిస్తునే ఇంకో వైపు డీఎస్సీ ఫలితాలు విడుదల చేశారన్నారు. బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో మార్చ్ 12న వర్గీకరణ చట్టం తీసుకొస్తామని చెప్పి ఆ తర్వాత మాల సంఘాలు ఢిల్లీ వెళ్లి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేని, ఆర్పిఐ అధ్యక్షులు, ఎంపీ రాందాస్ హతవలెని కలిసి వర్గీకరణ చట్టాన్ని తేవద్దని చెప్పడంతో మార్చ్ 12 నాడు రావాల్సిన బిల్లు 17కు ఆ తర్వాత మార్చ్ 18 న బిల్లు పెడతామని కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఈ దీక్షలో ఎంఎంఎస్ జాతీయ నాయకురాలు యమున, సత్తెక్క, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రొడ్డ ప్రవీణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు మహేష్ మాదిగ, ఎంఎంఎస్ జిల్లా నాయకురాలు రొడ్డ స్వప్న మాదిగ, ఎమ్మార్పీఎస్ టౌన్ నాయకులు ప్రవీణ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఎల్‌బి, ఎల్ఎల్ఎం మూడవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ లోని న్యాయ కళాశాలలో మంగళవారం నుండి ఎల్ఎల్‌బి, ఎల్ఎల్ఎం మూడవ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ పరీక్షలను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టీ.యాదగిరి రావు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసి పరీక్షల ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ తనిఖీల్లో న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్న రాణి, అడిషనల్ కంట్రోలర్ డాక్టర్. టి. సంపత్ పాల్గొన్నారు ఈ పరీక్షలకు 42 మంది విద్యార్థులకు 33 మంది విద్యార్థులు హాజరయ్యారు. (09) మంది విద్యార్థులు గైరాజరయ్యారని ఆడిట్‌సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

ఇంటి స్థలంలేని వారికి మొదటి విడతలోనే ఇల్లు నిర్మించి ఇవ్వాలి

- టీయూలో నూతన హాస్టల్ నిర్మించి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి
- ఐటీ, బస్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి
- నిజామాబాద్ జిల్లా సమస్యలపై అసెంబ్లీలో గళం ఎత్తిన అర్బన్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



హైదరాబాద్: మంగళవారం అసెంబ్లీ సమావేశంలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ సూర్యనారాయణ జిల్లా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుండి దాదాపు 50వేల మంది ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. అర్బన్ నియోజకవర్గంలో స్థలంలేని లబ్ధిదారులు వేల సంఖ్యలో ఉన్నారని ప్రభుత్వం తక్షణమే మొదటి విడతలోనే వారికి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నాగారంలో 396 కలెక్టర్ బైపాస్‌లో 252 డబుల్ బెడ్రూం ఇల్లులు కట్టి గత ప్రభుత్వం లబ్ధిదారులకు ఇవ్వకుండా వదిలేశారని అవి ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నాయని అన్నారు. వాటి మరమ్మత్తులకై గతంలో ప్రభుత్వానికి వినతి చేసేటప్పుడు వాటి మరమ్మతు పనులకు 1.25 కోట్లు మంజూరయ్యాయని, అవి నామ మంత్రం పనులకే సరిపోతాయని పూర్తి స్థాయిలో పనులు అవ్వడానికి మరో 3 నుండి 4 కోట్లు అదనంగా ఖర్చు అవుతుందని, వాటిని వెంటనే విధుల చేస్తే వచ్చే జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం కల్లా అర్హులకు అందించాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కలుపుకొని రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇవ్వాలనుకుంటుందా? లేక మొత్తం ఐదు లక్షలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందో స్పష్టం చేయాలన్నారు.

తెలంగాణ రాష్ట్రం పేరు మీద ఏర్పడ్డ తెలంగాణ యూనివర్సిటీ మెయిన్ క్యాంపస్ లో మహిళలకు 800 మందికి ఒకటే హాస్టల్ ఉందని, ఒక రూమ్ కి 8 నుండి 10 విద్యార్థినిలు ఉంటున్నారని, దీనివల్ల రూములు సరిపోక, చదువుకోవడానికి బాగా ఇబ్బంది అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మహిళలకు మరొక నూతన గర్ల్స్ హాస్టల్ నిర్మించాలని కోరారు. రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీ లలో ఇంజనీరింగ్ కళాశాలలున్నాయి కానీ ఒక తెలంగాణ యూనివర్సిటీలో మాత్రమే లేదని తెలంగాణ యూనివర్సిటీ కి కూడా ప్రభుత్వం తక్షణమే ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

నిజామాబాద్ బస్‌స్టాండ్ అభివృద్ధికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బస్ స్టాండ్ రెన్నొవేషన్ వర్క్ అండ్ అప్ గ్రేడేషన్‌కు నిధులు ఇవ్వాలని మంత్రిని కోరారు.

నిజామాబాద్ ఐటీ హబ్‌ని భారీ ప్రాజెక్టుగా ప్రకటించి, వేలాది ఉద్యోగాలు వస్తాయని మాయమాటలు చెప్పిన బిఆర్ఎస్ ప్రభుత్వ విఫలత ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు, ఆగస్టు 9, 2023న, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ చేతుల ఐటీ హబ్‌ను ప్రారంభించినప్పటికీ, అది కేవలం పబ్లిసిటీ స్టంట్‌గానే మిగిలిపోయిందని అన్నారు. 600 మంది ఉద్యోగులకు అవసరమైన వసతులు ఉన్నా కేవలం 9 కంపెనీలే పనిచేస్తున్నాయని తెలిపారు. దానికి కారణం బీఆర్ఎస్ హయాంలో మోసం, కాంగ్రెస్ హయాంలో నిర్లక్ష్యం జరుగుతుందని అన్నారు.

ఐటీ హబ్ అభివృద్ధికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టియర్ 1, టియర్ 2 కంపెనీలను స్థాపించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలన్నారు. ఐటీ హబ్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలన్నారు. ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. నిజామాబాద్‌ను తెలంగాణ ఐటీ ఎక్స్‌పెన్షన్ హబ్‌గా మార్చాలని కోరారు.

ఎస్డిఎఫ్ కింద రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల అభివృద్ధికి సమంగా నిధులు కేటాయించాలని, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాలను కూడా సమానంగా చూడాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి నియోజకవర్గానికి సమాన నిధులు కేటాయించకపోతే బంగారు తెలంగాణ ఎలా సాధ్యం, అవుతుందని ప్రశ్నించారు.

కవిత పోరాటంతోనే బీసీ బిల్లు ఆమోదం

- తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు అవంతిరావ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

బీసీ బిలుల ఆమోదం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత సాధించిన విజయమేనని, మండల్ కమిషన్ రిపోర్ట్ వచ్చిననాటి నుండి బీసీలకు జరిగిన అతి పెద్ద న్యాయం నేడు 42శాతం రిజర్వేషన్లు తెలంగాణ అసెంబ్లీలో బిల్లు పాస్ అవ్వడంలో ఎమ్మెల్సీ కవిత పాత్ర కీలకమని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు అవంతి రావు అన్నారు. మంగళవారం నగరంలోని నిజామాబాద్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎమ్మెల్సీ కవిత పోరాటంతోనే రెండు వేరువేరు బిల్లులు ప్రభుత్వం పెట్టిందని, ఇది తెలంగాణ జాగృతి సాధించిన మరో భారీ విజయం అని తెలియజేశారు. మెదటి నుండి వేర్వేరు బిల్లులు డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి కృషి చేసిందన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాట ఫలితంగానే బీసీలకు రాజకీయ, విద్య ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచడానికి రెండు వేరువేరు బిల్లులను పెట్టిందని జాగృతి నాయకులు అవంతి రావు స్పష్టం చేశారు. బీసీలకోసం ఎమ్మెల్సీ కవిత చేసిన ఉద్యమానికి ప్రభుత్వం తలొగ్గిందని అన్నారు. అన్ని రకాల అన్యాయాలకు గురైన బీసీ సోదరులకు రిజర్వేషన్ల కోసం విద్యా, ఉపాధి, రాజకీయ విజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండు వేర్వేరు బిల్లులను ప్రవేశ పెట్టడం స్వాగతిస్తున్నామని తెలిపారు. విద్యా ఉపాధి రాజకీయ రిజర్వేషన్లకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం జరుగుతుందని ముందే గుర్తించి వేరుపేరు బిల్లులు పెట్టాల్సిందే అని డిమాండ్ చేసింది కేవలం భాగ్యతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత మాత్రమే అని గుర్తు చేశారు. మండల్ కమిషన్ రిపోర్టును తొక్కి పెట్టింది మొదలు కులగణనన విషయంలో కూడ కాంగ్రెస్, బీజేపీలు బీసీలకు అన్యాయం చెయ్యాలని చూశారని అన్నారు. బీసీ సంఘాలు, తెలంగాణ జాగృతి వంటి సంస్థల ఒత్తిడి ఉద్యమంతోనే బీసీ రిజర్వేషన్లు కొలిక్కి వచ్చాయని అన్నారు. బీసీల కోసం బీసీలు మాత్రమే మాట్లాడాలనే కొందరి వాదన బీసీల గొంతును బలహీనపరచాలనే కుట్ర మాత్రమే అని ఆయన తెలిపారు. బాధితుల పక్షాన అణగారిన వర్గాల పక్షాన జాగృతి నిరంతర పోరాటం చేస్తుందని అన్నారు. సంపూర్ణంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలయ్యే వరకు తెలంగాణ జాగృతి బీసీలకు అండదండగా ఉంటుందని తెలిపారు. బిల్లులు పాస్ అవుతున్న ఈ కీలక దశలో కేంద్రం మీద ఒత్తిడి పెంచేందుకు బీసీలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బిల్లులకోసం కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు సంపూర్ణంగా అమలయ్యే వరకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్లు సంపూర్ణంగా అమలయ్యే వరకు బిసి సోదరుల పక్షాన జాగృతి ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా నాయకులు అవంతి రావు, రాష్ట్ర నాయకులు లక్ష్మీనారాయణ భరద్వాజ్, పంచ రెడ్డి మురళి, శ్యామల, సాయి కృష్ణ, హరీష్ యాదవ్, జైపాల్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

డిఏలు, పీఆర్సీ ఇవ్వలేమనడం సమంజసం కాదు

- స్టేట్ టీచర్స్ యూనియన్ శ్రీకాంత్

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు బకాయి పడిన నాలుగు వాయిదాల డిఎను, జులై 2023 నుండి అమలు చేయాల్సిన పీఆర్సీని అడగొద్దని, అవి కావాలంటే నెలనెలా జీతాలే ఇవ్వలేమని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించటాన్ని స్టేట్ టీచర్స్ యూనియన్ తీవ్రంగా ఖండించింది. ఉద్యోగులు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని, వారికి న్యాయంగా రావాల్సిన బకాయిలను లేదా వారు దాచుకున్న సొమ్మును వారికి తిరిగి చెల్లించాలని మాత్రమే అడుగుతున్నామని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ధర్మేందర్, శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 నెలలు సమయమిచ్చామని, ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ఇదే విధమైన ధోరణి కొనసాగితే ఉద్యోగులు తీవ్ర అసంతృప్తికి లోనై అది ఆందోళనలకు, పోరాటాలకు దారి తీసే అవకాశం ఉందని పేర్కొన్నారు. కావున వెంటనే డిఏలు ప్రకటించి, పీఆర్సీ ని అమలు చేయాలని ఎస్ టి యు నాయకులు డిమాండ్ చేశారు.

పద్మశాలి సంఘ భవనానికి విరాళం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ పద్మశాలి సంఘం ,హుస్సేనాబాద్ గల్లి ,పాత బస్టాండ్ 3 వ తర్ప సంఘ భవన నిర్మాణానికి ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ 50 వేల రూపాయలు తర్ప భవన నిర్మాణానికి విరాళం మంగళవారం తర్ప అధ్యక్షులు చిట్ల యజ్ఞేశ్ అందచేశారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3 వ తర్ప సభ్యున్ని కాకున్నా ,తాను పద్మశాలి బిడ్డగా 3వ తర్ప భవన నిర్మాణానికి తవంతుగా 50 వేల రూపాయలు విరాళంగా 3వ తర్ప కు అందచేశాను , నేనే గాకుండా కొంత మంది మిత్రులతో విరాళాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో తర్ప ఉపాధ్యక్షులు 1 గురుడు రామచందర్ 2 దోమల శ్రీనివాస్ ,కార్యదర్శి మేకల మోహన్ ,కోశాధికారి అంబటి శ్రీనివాస్ ,కార్యవర్గ సభ్యులు బడుగు శ్రీనివాస్ ,చిలివేరి లింభాద్రి ,అంబటి గణపతి ,ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్ , మున్సిపల్ కౌన్సిలర్ గంగమోహన్ చక్రు,రాంప్రసాద్ ,కొండి రామచం దర్ తదితరులు పాల్గొన్నారు.

ఒకరికి రెండు రోజులు, మరొకరికి ఒక్కరోజు జైలు శిక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో మార్చ్ 16న బోధన్ రోడ్ ప్రాంతంలో బి. రఘుపతి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఒకటో టౌన్ నిజామాబాద్ తన బృందంతో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించామని మంగళవారం తెలిపారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఫతేపూర్ జిల్లాకు చెందిన మోరిలాల్ అను వ్యక్తి మద్యంసేవించి బండి నడుపుతూ పట్టుపడగా బ్రీత్ అనలైజర్ ద్వారా చెక్‌చేసి మద్యం సేవించినట్లు నిర్ధారించి, కోర్టులో ప్రవేశ పెట్టగా ఒక రోజు జైలు శిక్ష పడిందని తెలిపారు. నిజామాబాద్‌లోని భాగ్యనగర్‌కు చెందిన మంగటి కేశవ్ అధిక మోతాదులో మద్యం సేవించిన ఆయన్ను కోర్టులో ప్రవేశ పెట్టగా మేజిస్ట్రేట్ రెండు రోజులు జైలు శిక్ష విధించారు. ఇద్దరిని జైలుకు తరలించారు.

వాహనాల భద్రత కోసం క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూర్ మండలం కల్లడి గ్రామంలో డాడీస్ రోడ్ ప్రతినిధులు కల్లడి గ్రామంలో పర్యటించి, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వాహనదారులకు వాహన భద్రత కోసం క్యూఆర్ కోడ్, స్టిక్కర్ లను మంగళవారం పంపిణీ చేశారు. గ్రామస్థులకు దాని ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీజేవైఎం ఆలూరు మండల అధ్యక్షులు గంగోల్ల ప్రళయ్ తేజ్ మాట్లాడుతూ,ఒక కుటుంబానికి ఒక స్టిక్కర్ అందించడం ద్వారా అనుకోని ప్రమాదాల నుంచి వారిని కాపాడగలం అని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్, లైన్ మెన్ లక్ష్మణ్, సిరికొండ రవి, కృష్ణ, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇంటి పన్నుల వసూళ్లు

నవతెలంగాణ-ఆర్మూర్

ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని మున్సిపల్ అధికారులు మంగళవారం కోరారు. మున్సిపల్ కమిషనర్ రాజు ఆదేశాల మేరకు పట్టణంలోని హౌసింగ్ బోర్డులో అధికారులు, సిబ్బంది కలిసి ఇంటి పన్ను వసూలు చేశారు. మార్చ్ 31లోగా పన్నులు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో శేఖర్, చక్రధర్, యుగేందర్, అవినాష్, నలిని తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు రూ.3లక్షలు

- అప్లై చేసుకునే అవకాశం ఏప్రిల్ 05 వరకు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రేవంత్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజీవ్ యువ వికాసం పథకం కింద మార్చి 17 నుండి ఏప్రిల్ 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు స్వీకరించనున్నారని ఎమ్మెల్యే భూపరెడ్డి మంగళవారం తెలిపారు. బీసీల్లో ఎక్కువ మందికి లబ్ది చేకూర్చేలా బీసీ కార్పొరేషన్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. కావున ఈ పథకం కింద బీసీలకు ఎక్కువ లబ్ది పొందే అవకాశం ఉంది. ఈ పథకం కింద లక్ష రూపాయలు రుణం అందిస్తే 80శాతం సబ్సిడీ ఉంటుంది. రెండు లక్షల రుణం అందిస్తే 70శాతం సబ్సిడీ ఉంటుంది. మూడు లక్షల రుణం అందిస్తే 60శాతం సబ్సిడి ఉంటుంది. కావున ఈ పథకాన్ని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని దీనికి సంబంధించి ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, ఈ https://tgobmms.cgg.gov.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్‌లో అప్లై చేసుకోవాలని తెలిపారు.

ఉత్సాహంగా విద్యార్థులకు వీడ్కోలు



ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేస్తున్న విదార్థులు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో గల యం.పీ.పీ.యస్ పాఠశాలలో మంగళవారం ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి. రాజలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. రాజలక్ష్మి ఉపాధ్యాయులు ఎం గంగాధర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ భవనం పూర్తికాకుండా అడ్మిషన్లకు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

- విద్యార్థి జనసమితి

నవతెలంగాణ-నందిపేట్



వినతి అందజేస్తున్న విద్యార్థి జనసమితి సభ్యులు

మండల కేంద్రంలో నూతనంగా ఎస్ఎస్ఆర్ ప్రైవేటు పాఠశాల భవన నిర్మాణం పూర్తికాకున్నా అడ్మిషన్స్ ప్రక్రియ మొదలెట్టారని, బిల్డింగ్ పనులే పూర్తి కాకుండా స్కూల్ కు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల అడ్మిషన్స్ వెంటనే నిలిపివేయాలని, స్కూలు పర్మిషన్ రద్దు చేయాలని నందిపేట్ మండల ఎంఈఓ, ఎమ్మార్వోకు విద్యార్థి జన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రాష్ట్ర కార్యదర్శి తులసి రామ్ మాట్లాడుతూ.. నూతనంగా నిర్మిస్తున్న ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థ నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం పూర్తి కాకుండానే వచ్చే విద్యా సంవత్సరం 2025-26 కొరకు అడ్మిషన్స్ ప్రక్రియను చేపట్టారన్నారు. టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందినీ భర్తీ చేసుకోవడం విడ్డూరమని అన్నారు. విద్యను అందించే హక్కు అందరికీ ఉందని, కానీ దానికి కొన్ని నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉందని, ఇలా నిబంధనలకు విరుద్ధంగా పూర్తికాని భవనానికి అనుమతులు ఇవ్వడమేంటని అన్నారు. పాఠశాలకు కావాల్సిన రిక్వైర్మెంట్లకు అధికారులు అనుమతుల రూపంలో ఇచ్చేసారని సమాచారం ఉందని, సానిటరీ సర్టిఫికెట్ ఇచ్చిన డాక్టర్‌పై స్ట్రక్చర్ అండ్ సౌండ్ సర్టిఫికెట్ ఇచ్చిన ఇంజనీరింగ్‌పై, బిల్డింగ్ అనుమతులు ఇచ్చినటువంటి సెక్రటరీ పై పాఠశాల పర్మిషన్ ఇచ్చినటువంటి ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. పర్మిషన్ లేని ఈ కార్పొరేట్ పాఠశాలలో విద్యార్థులను చేర్పించొద్దని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రణధీర్, చరణ్ , భాను ప్రకాష్, రవి పాల్గొన్నారు.

ఏఎంసీ సాధారణ సమావేశం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్ అధ్యక్షతన మంగళవారం సాధారణ సమావేశం నిర్వహించారు. 36 షాపులు దాదాపు 52 లక్షల ఏరియల్ డ్యూ ఉందని వెంటనే వసూలు చేయాలని, పశు వైద్య శిబిరాల ఏర్పాటు గురించి, రైతుల సమస్యలపై చర్చించినట్టు చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఇట్టెం జీవన్ రెడ్డి, డైరెక్టర్లు మామిడి శేఖర్ రెడ్డి, పెంట బోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా వాహనదారులు, ప్రజలు మద్యం సేవించి వాహనాలను నడపకూడదని నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజా వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం నిజామాబాద్ ఏసీపీ ఈనెల 17న నిజామాబాద్ సబ్ డివిజన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి వివరాలను వెల్లడించారు. 42 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా మంగళవారం నిజామాబాద్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ పరిధిలో పలు పోలీస్ స్టేషన్ల వారిగా పట్టుబడిన వారికి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం వారిని జిల్లా మార్నింగ్ కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. నూర్జహన్ బేగం స్పెషల్ జుడిషియల్ 2వ క్లాస్ మెజిస్ట్రేట్ ఆరుగురికి రెండు రోజుల చొప్పున, ముగ్గురికి ఒకరోజు చొప్పున జైలు శిక్ష విధించారని తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.20లక్షల నిధులు మంజూరు


ట్రాక్టర్‌తో రోడ్డు చదును పనులు

నవతెలంగాణ-తాడ్వాయి
మండల కేంద్రంలో సిసి రోడ్డు నిర్మాణాల అభివృద్ధి కోసం రూ.20 లక్షల నిధులు మంజూరైనట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు జూకంటి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ బోండారు సంజీవులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఎత్తు పల్లాలు ఉన్న రోడ్లను చదును చేయించారు. అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుతో మాట్లాడగా.. స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు 20 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. వారం రోజుల్లో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ నాయకులు


వినతి అందజేస్తున్న అజయ్ తమ్మేవార్

నవతెలంగాణ-మద్నూర్
కేంద్రమంత్రి జ్యోతి ఆదిత్య సిందియాను మద్నూర్ గ్రామ నివాసి, బిజెపి నాయకుడు, బిజెపి సోషల్ మీడియా పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ అజయ్ తమ్మేవార్ ఢిల్లీలో మంత్రి నివాసంలో పోస్టాఫీస్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ఆయన కలిసినట్లు తెలిపారు. జుక్కల్ నియోజకవర్గంలో జుక్కల్, బిచ్కుందలో పోస్టాఫీసు త్వరలో మంజూరు చేయాలని కోరారు. అలాగే మద్నూర్ పోస్టాఫీస్ కార్యాలయంలో అధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో అజయ్ తండ్రి మద్నూర్‌లో పోస్టాఫీస్ బిల్డింగ్ నిర్మాణానికి కృషి చేశారు.

సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించాలి

- లేకుంటే శాఖపరమైన చర్యలు తప్పవు
- కామారెడ్డి జడ్పీ సీఈవో చందర్ నాయక్

నవతెలంగాణ-జుక్కల్
గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, లేకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని కామారెడ్డి జిల్లా జడ్పీ సీఈవో, జుక్కల్ మండల ప్రత్యేకాధికారి చందర్ నాయక్ అన్నారు. మంగళవారం జుక్కల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి అధికారులు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో జడ్పీ సీఈవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈవో, జుక్కల్ మండల ప్రత్యేక అధికారి చందర్ నాయక్ మాట్లాడుతూ.. అధికారులందరూ ఏడు అంశాలను కచ్చితంగా నిర్వర్తించాలని సూచించారు. మొదటగా గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో నిర్వహిస్తున్న పనులను కచ్చితంగా కూలీల సంఖ్యను పెంచాలని, పని విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, జాప్యం జరగకుండా, ఇచ్చిన అంశాలను పూర్తిచేయాలని అన్నారు. అదేవిధంగా నర్సరీలలో మొక్కల పెంపకం, షెడ్ నెట్, ఇతర కార్యక్రమాలు రెగ్యులర్‌గా నిర్వహించాలని ఉపాధి హామీ సిబ్బందికి తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో పేరుకుపోయిన ఇంటి పన్నులు, ఇతర పన్నులు 100శాతం వసూళ్లు చేయాలని అన్నారు. ఎల్‌ఆర్ఎస్, ఇందిరమ్మ ఇండ్లతో పాటు ఏడు రకాలైన గ్రామపంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తిచేసి ఉంచాలని, అధికారులు జిపి సందర్శనకు వచ్చినప్పుడు ఏడు రకాలైన రిజిష్టర్లు వారికి చూయించాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ముఖ్యంగా ఎండాకాలం ఎండలు తీవ్రమైనందున గ్రామాలలో నీటి ఎద్దడి కలగకుండా ప్రజలకు నీరందించేందుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఎక్కడైనా గ్రామాలలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నదని మీ దృష్టికి వస్తే పై అధికారులకు ముందస్తుగా తెలియజేయాలని అన్నారు. లేకుంటే ప్రజల సమస్యలు పట్టించుకోకుండా ఉంటే శాఖపరమైన చర్యలు కచ్చితంగా ఉంటాయని అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ రాము, ఆర్‌డబ్ల్యూఎస్, గ్రిడ్ ఏఈ సయ్యద్ నయూమ్, పిఆర్ఏఈ, ఏపీవో తులసీరామ్, ఈసీ స్వామిదాస్, టిఏలు మేంగావార్ రమేష్, రవీందర్‌రెడ్డి, అశోక్‌గౌడ్, ఎఫ్ఏలు, పెద్దఎడ్గి సుభాష్, పడంపల్లి సూర్యకాంత్, నాగల్‌గావ్ బాబు, చండేగామ్ లక్ష్మణ్, జిపి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జడ్పీ సీఈవో చందర్ నాయక్

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష, జామెట్రీ బాక్సులు అందజేత


అందజేసిన పరీక్ష అట్టలు, ఇతర సామగ్రితో విద్యార్థులు

నవతెలంగాణ-పిట్లం
మండలంలోని గోడమేగావ్, చిల్లర్గి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 36 మంది పదవ తరగతి విద్యార్థులకు గానూ పరీక్షలకు అవసరమైన పరీక్ష అట్టలు, పెన్నులు, జామెట్రీ బాక్సులను లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం లయన్స్ బాధ్యులు మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో ఆందోళనకు గురికాకుండా, భయపడక మనోధైర్యంతో పరీక్షలను రాస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కాగా చిల్లర్గి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు ఈ సంవత్సరం నిర్వహించే పరీక్షలలో మండల స్థాయిలో ఉత్తమ మార్కులు/జిపిఏ సాధించిన ఐదుగురు విద్యార్థులకు సిల్వర్ మెడల్‌ను చిల్లర్గి రాజుసేట్ వారి తండ్రి జ్ఞాపకార్థం అందజేయనున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ కిషన్, కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి బాలు, సభ్యులు లక్ష్మీనారాయణ, రాజుసేట్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్
మండల కేంద్రంలోని పలు కాలనీలో సిసి రోడ్ల పనులను మంగళవారం ప్రారంభించినట్టు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర నారాగౌడ్ తెలిపారు. ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఆదేశానుసారం మండల కేంద్రంలోని మత్తడి కిందిపల్లి కాలనీలో, బీసీ కాలనీలో రూ.55లక్షల నిధులతో సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర నారాగౌడ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడంతో కాలనీలో సమస్య పూర్తిగా పరిష్కారమైందన్నారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ నగేష్, యూత్ మండలాధ్యక్షుడు రాజు, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య, ఏదుల్, అశోక్, నాయకులు షాదుల్లా, కాసిం, కిరణ్, సాయిలు, మునీర్, నారాయణ, గంగారం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ సౌకర్యాలతో విద్యాబోధన

- నిజామాబాద్ డీఈఓ అశోక్

నవతెలంగాణ-బోధన్
ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో అత్యుత్తమ సౌకర్యాలతో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ) నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవం, విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జేసీ హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించి అందరికి మంచిపేరు తేవాలన్నారు. ఎల్ఈడీ తెరపై విద్యార్థులకు ఉత్తమ బోధన అందిస్తున్న ఈ పాఠశాల వచ్చే విద్యాసంవత్సరం నాటికి వెయ్యి మందికి పైగా విద్యార్థులకు ప్రవేశాలు కల్పించి జిల్లాలో అగ్రగామిగా నిలపాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు త్వరలో జరిగే పబ్లిక్ పరీక్షల్లో ఉపాధ్యాయులు సూచించిన విధంగా పరీక్షలు పాస్ కావాలన్నారు. ముఖ్యంగా చేతిరాత మెరుగుపరుచుకోవాలని సూచించారు. అనంతరం ఎంఈఓ నాగయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏది బోధించిన త్వరగా గ్రహించుకొని ముందుకు సాగుతారని ప్రశంసించారు. అనంతరం వారిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులు చేసిన ఆట పాట అందరినీ అలరించాయి. కార్యక్రమంలో హెచ్ఎం బాలచంద్రం, పీఆర్టీయూ అర్బన్ అధ్యక్షులు ఖైరాన్ సాబ్, సీనియర్ ఉపాధ్యాయులు నగేష్‌బాబు, సుధాకర్‌రెడ్డి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈఓ అశోక్

విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ


పరీక్ష కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-లింగంపేట్
మండల కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చి పరీక్ష కిట్లను విద్యార్థులకు అందజేశారు. పదో తరగతికి చెందిన 24 మందికి పరీక్షలో ప్రతిభ కనబరచాలని కోరుతూ.. పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిల్లు, ఎరేజర్, స్కేల్, మెంగారం గ్రామానికి చెందిన మంగలి విట్టల్ న్యూ అరవింద్ హెయిర్ సెలూన్ మెన్స్ పార్లర్ ఆధ్వర్యంలో అందజేశారు. ప్రిన్సిపాల్ దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ వెంకట రాములు, రాంగోపాల్, రామారావు, సాయిలు, చందర్ హరికృష్ణ, గాయత్రి, జబీన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్‌లో రేణుక ఎల్లమ్మ బోనాలు


పూజలో పాల్గొన్న గ్రామస్తులు, మహిళలు

నవతెలంగాణ-లింగంపేట్
మండల కేంద్రంలో గౌడ కులస్తులు రేణుక ఎల్లమ్మ బోనాలను మంగళవారం ఊరేగింపు నిర్వహించారు. ప్రతి సంవత్సరం రేణుక ఎల్లమ్మకు బోనాలు ఆనవాయితీగా తీస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగా ఇంటింటికి బోనాలను అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డప్పు సప్పుల్లు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ రవి గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుల మనోహర్ గౌడ్, మండలాధ్యక్షుడు శంకర్ గౌడ్, గౌడ సంఘం కార్యవర్గ సభ్యులు నారా గౌడ్, బుజ్జా గౌడ్, రాజాగౌడ్, రవిగౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, ప్రసాద్ గౌడ్, రామాగౌడ్, మోహన్ గౌడ్, వెంకట్ గౌడ్, ఈశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి

- కామారెడ్డి డీఈవో రాజు
- పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-గాంధారి
విద్యార్థులు పట్టుదలతో చదవాలని డీఈవో రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 111 మంది విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుకునే విద్యార్థులు పట్టుదలతో ప్రణాళిక ప్రకారం చదివి తమ గమ్యాలను చేరి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని తెలిపారు. మండల విద్యాధికారి శ్రీహరి మాట్లాడుతూ.. మండల కేంద్రంలో దాదాపు 400 మంది విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి చదువుకుంటున్నారని, పట్టుదలతో చదివి ప్రశాంతంగా పరీక్షలను రాసినప్పుడే 100శాతం ఫలితం ఇవ్వడానికి ఆస్కారం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాస్, రంగా వెంకటేశ్వర్‌గౌడ్, కుమారస్వామి, పిఆర్‌టియు మండలాధ్యక్షులు ప్రకాష్, ప్రత్యేక ఉపాధ్యాయులు పెంటయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అట్టలు, పెన్నులు అందజేస్తున్న డీఈవో రాజు

పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం


ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు

నవతెలంగాణ-లింగంపేట్
మండలంలోని పొల్కంపేట్ గ్రామంలోని బీసీ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా బాసు దీపక్, ఉపాధ్యాయులుగా అక్షయ, కీర్తన, ఆర్ట్ టీచర్‌గా మనుశ్రీ, డాన్స్ టీచర్‌గా పృత్విక, పిఈటిగా అభిరామ్ గౌడ్, అటెండర్ ఎల్లయ్య పాల్గొన్నారు. కిందిస్థాయి తరగతులకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు ఒకరోజు ఉపాధ్యాయులుగా విద్యాబోధన చేపట్టారు. స్వయంపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థుల ప్రతిభపట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల రాములు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులున్నారు.

తాగునీటి ఇబ్బందులు రావొద్దు

- మండల ప్రత్యేకాధికారి రాజారాం


మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి

నవతెలంగాణ-తాడ్వాయి
గ్రామంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని మండల ప్రత్యేక అధికారి రాజారాం అన్నారు. మంగళవారం సంతాయిపేట్ గ్రామాన్ని సందర్శించి మాట్లాడారు. గ్రామంలోని ఏ ఒక్క వార్డులో తాగునీటి సమస్య రావొద్దని అన్నారు. బోరు మోటర్లు, పైపులైన్లు చెడిపోతే సత్వరమే మరమ్మ తులు చేయించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. పంచాయతీ సిబ్బంది నిత్యం పారిశుధ్య పనులకు హాజరుకావాలని మురుగు కాల్వల పక్కన ఉన్న చెత్తను నిత్యం డంపింగ్ యార్డ్‌కు తరలించేలా చూడాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. తాగునీటి నల్లాలకు మోటర్లు బిగిస్తే చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. నిత్యం ప్రతి కూలీకి పనులు చూపించే బాధ్యత ఈజీఎస్ సిబ్బందిదని తెలిపారు. చిట్యాల గ్రామ సమీప ంలోని నర్సరీని పరిశీలించి మొక్కలకు అవసరమైన నీటి తడులు అందిం చాలని, పిచ్చి మొక్కలు పెరిగితే ఉపాధి కూలీలతో తీయించాలని ప్రత్యేక అధికా రి ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ హనుమాన్లు, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కందకుర్తిలో మొరం పనులు ప్రారంభం


మొరం పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రెంజల్
మండలం లోని కందకుర్తి గ్రామంలో గ్రావెల్ రోడ్డు పనులకు నిధులు మంజూరు అయినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గియా సోద్దీన్, పుర్ ఖాన్‌లు పేర్కొన్నారు. మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి ఇట్టి నిధులను మంజూరు చేయడంతో గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలియ జేశారు. కంద కొట్టు నుంచి కోస్లి వరకు, 5 లక్షల రూపాయలు, కందకుర్తి నుంచి బోర్గాం వరకు రూ.4 లక్షలు, గ్రామంలో రోడ్ల మరో రెండు లక్షల రూపాయలు మంజూరు చేయించారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరాజ్‌బేగ్, పుర్ఖానుద్దీన్, హజ్మత్ బిగ్, అష్రపటేల్, సురేష్, శ్రీనివాస్, మాధవరావు, ఇపేకరోద్దిన్, అవేజ్ బేగ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై హర్షం

- జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి
ఎన్నికల హామీల్లో భాగంగా పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ రాష్ట్ర ఎన్నికల్లో భాగంగా బీసీలకు 42శాతం విద్య, ఉద్యోగం, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన మాట ప్రకారం అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదముద్ర వేయించి, బీసీ సమాజానికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు సహకరించిన రాహుల్ గాంధీకి, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

బిచ్కుంద గ్రామపంచాయతీ తైబజార్ వేలం

- 18 లక్షల 70 వేలకు దక్కించుకున్న బిచ్కుంద వాసి


వేలంలో పాల్గొన్న గ్రామస్తులు

నవతెలంగాణ-బిచ్కుంద
మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన తైబజార్ వేలంలో మండల కేంద్రానికి చెందిన ఖాజామియా ఒక సంవత్సరానికి గానూ 18లక్షల 70 వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ వేలం పాటలో రెండు లక్షల రూపాయల డిపాజిట్ కట్టి గాండ్ల శివ షాదుల్, ఆనందపల్లి గణేష్‌లు ఉత్సాహంగా వేలంలో పాల్గొన్నారు. అనంతరం వేలంపాట దక్కించుకున్న కాజామియాను కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షల్లో ముగ్గురు గైర్హాజరు

నవతెలంగాణ-తాడ్వాయి
మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ప్రిన్సిపాల్ బి.సురేఖ తెలిపారు. మంగళవారం ఫిజిక్స్, ఎకనామిక్స్, పరీక్షలకు 219 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా.. 216 మంది విద్యార్థులు హాజరయ్యారని ముగ్గురు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు.

విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ


విద్యార్థులకు అట్టలు, పెన్నులు అందజేత

నవతెలంగాణ-రెంజల్
మండలంలోని కందకుర్తి జిల్లా పరిషత్ పాఠశాల ఉర్దూ మీడియం 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పొల్ల విట్టల్‌రావు పరీక్షప్యాడ్, పెన్ను లను మంగళ వారం అందజేశారు. పాఠశాలలోని 34 మంది విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ కరీం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి నరేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ హసీనా బేగం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ కరీం, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్తర్, జమాతే హింద్ ఉల్మా మండల అధ్యక్షులు ఆబిద్ ఖురేషి, ఈజీఎస్ నిర్వాహకులు రాము, సతీష్, ముఖీద్ బేగ్, ఉపాధ్యాయులు సరోజిని, జాబిన్, ముజాహిద్ అలీ, అమీరుల్లా ఖాన్, ఇలియాస్ హైమద్, జువేరియా తదితరులు పాల్గొన్నారు.

మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు మహాత్మ జ్యోతిబాపూలే ఆర్‌సిఓ సత్యనథ్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయాల బాలసంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో బాలికల పాఠశాలల్లో 2025-26 విద్యాసంవత్సరానికి గాను 6,7,8,9 వ తరగతులలో (ఇంగ్లీష్ మీడియం) మిగిలిపోయిన ఖాళీ సీట్లలో ప్రవేశం కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసి, ఈబిసి లకు చెందిన విద్యార్థిని విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఈనెల 20 న జరిగే ప్రవేశ పరీక్షలో కనబరిచిన ప్రతిభ, రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక ఉంటుందని తెలిపారు. దరఖాస్తులకోసం https://mjptbcadmissions.org/or www.mjptbcwrels.elangana.gov.in. సందర్శించాలని పేర్కొన్నారు. ఆన్లైన్‌లో ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

వాహనాలు ముప్కాల్ బైపాస్‌నుంచి వెళ్లాలి

గాంధీచౌక్ క్రాసింగ్‌లో ఆపాలి

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ జాతీయ రహదారి-44పై గల బైపాస్ రోడ్డు వద్ద నూతనంగా బిడ్జి నిర్మాణం పనులు కొనసాగుతున్న సందర్భంగా బిడ్జి నిర్మాణం పనులు పూర్తి అయ్యేంత వరకు వాహనదారులు పూర్తిగా సహకరించాలని బిడ్జి నిర్మాణ సంస్థ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

వాహనాలు వెళ్లే మార్గాలు ఇవే..

మంగళవారం నుంచి నిర్మల్ నుంచి ఆర్మూర్, నిజామాబాద్, హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాలు, బస్సులు, కార్లు, ఆటోలు ముప్కాల్ బైపాస్ రోడ్డు నుంచి నేరుగా ఉన్న సర్వీస్ రోడ్డు నుంచి 'ముప్కాల్ గాంధీ చౌక్ ద్వారా క్రాసింగ్‌లో అవుతూ ఆర్మూర్ వైపు వెళ్లాలని సూచించారు. అలాగే ఆర్మూర్ నుంచి నిర్మల్ వైపు వెళ్లే వాహనాలు సైతం ఇదే సూచిక ఆధారంగా 'ముప్కాల్ గాంధీ చౌక్ ద్వారా క్రాసింగ్‌లో అవుతూ రోడ్డు మార్గాన వెళ్లాలని బిడ్జి నిర్మాణ సంస్థ అధికారులు పేర్కొన్నారు.

పది విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు అందజేత



పరీక్ష అట్టలు, పెన్నులు అందజేసిన స్నేహితులు

నవతెలంగాణ-మెండోర

పోచంపాడ్ గ్రామానికి చెందిన కంచు రవి, తుమ్మనపల్లి శ్రీనివాస్ స్నేహితుల జ్ఞాపకార్థంగా పోచంపాడ్ గ్రామానికి చెందిన పదవతరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా సురేష్ వారి స్నేహితులతో కలిసి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లిటిల్ ఫ్లవర్ విద్యార్థులకు పెన్నులు, పరీక్ష అట్టలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని అన్నారు. చక్కగా చదువుకొని పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి విద్యార్థి దశ నుండే భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్నేహితులు బొష్లే సందీప్, చౌటి సాయినాథ్, రామకృష్ణ, లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అనుకుంటే ఏదైనా సాధించగలరు

- ఎంపీడీవో సంతోష్‌కుమార్



మాట్లాడుతున ఎంపీడీవో సంతోష్‌కుమార్

నవతెలంగాణ-భీంగల్ రూరల్

సాధన సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మండలకేంద్రంలో మెప్మా సిబ్బంది కి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ గంగుల సంతోష్ కుమార్ హాజరై మాట్లాడారు. లింగ వివక్ష చూపవద్దని అలాగే మహిళలు దేనిలో తక్కువ కాదని, మహిళలు అనుకుంటే ఏదైనా సాధిస్తారని అన్నారు. సిడిపిఓ స్వర్ణలత మాట్లాడుతూ మహిళల గురించి, తన జీవితం లో ఎదుర్కొన్న సవాళ్ళ గురించి వివరించి ప్రతీ మహిళా తమ కుటుంబాలకు ఆదర్శమని, మహిళలు సమాజంలో అన్ని రంగాలలో స్థిరపడాలని కోరారు. ప్రతీ పిల్లవాడు సమాజంలో ఎలా మసులుకోవాలో నేర్పించడం తల్లుల బాధ్యత అని తెలిపారు. బాల్య వివాహాలను చేయడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. బాల్య వివాహాలపై, బాల కార్మికులపై, బాలలపైన జరుగుతున్న హింసలపైన బాలల హక్కులపైన సాధన సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ నిరీక్షణ వివరించారు. .ఏమైనా బాలల సమస్యలు ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెం. 1098కు డయల్ చేసి సహాయం పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్, మండల సూపెర్వైసర్ శారద, సాధన సంస్థ సియస్ఎం నిరీక్షణ, మెప్మా ఆర్‌పిలు, మహిళలు పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మక విజయం

- టీపీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్
- సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా విద్య, వైద్య, ఉద్యోగ పరంగా 42 శాతం రిజర్వేషన్స్ కల్పించే విధంగా తీసుకొచ్చిన బిల్లు గొప్ప చారిత్రత్మిక విజయమని టీపీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తూ తీసుకొచ్చిన బిల్లును శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించినందుకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకేట రవి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా విద్య, వైద్య, ఉద్యోగ పరంగా 42 శాతం రిజర్వేషన్స్ కల్పించే విధంగా తీసుకొచ్చిన బిల్లు గొప్ప చారిత్రత్మిక విజయమని పేర్కొన్నారు. కామారెడ్డి బీసి డిక్లరేషన్ లో ఇచ్చిన ప్రకారం మాట నిలబెట్టుకొని 42 శాతం రిజర్వేషన్లు అమలుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. బీసీల కుల గణన చేపట్టి అసెంబ్లీలో ఆమోదింప చేసుకోవడం దేశంలోనే మొట్ట మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కేంద్రస్త్ర ఆమోదం తెలిపే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై కేంద్ర బీజేపీ మంత్రులు, బీజేపీ ఎంపీలు ఒత్తిడి తీసుకురావలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుంకేట రవి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, నిమ్మ రాజేంద్ర ప్రసాద్, మాజీ ఎంపిపి గుడిసే అంజమ్మ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్డబోయిన నరేందర్ ముదిరాజ్, సుంకేట శ్రీను, పూజారి శేఖర్, షేక్ మూకీం, తక్కురి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-బాల్కొండ

మండలంలోని కిసాన్ నగర్‌లోగల లయన్స్ భవనంలో మంగళవారం బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నిజామాబాద్ లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ప్రవళిక కంటి పరీక్షలు చేశారు. మోతి బిందు ఉన్న వారిని గుర్తించి శస్త్ర చికిత్సల కోసం ఆర్మూర్ లయన్స్ ఆసుపత్రికి తరలించారు.లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకులింగం, అధ్యక్షుడు దినేష్ పటేల్, వంశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించమంటే అరెస్టులా?

రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డ అంగన్‌వాడీ టీచర్లు

సమస్యలను పరిష్కరించాలని కలెక్టరేట్‌కు వస్తే దౌర్జన్యంగా అరెస్టు చేయడం ఏంటని సీఎం రేవంత్‌రెడ్డిపై అంగన్‌వాడీ టీచర్లు మండిపడ్డారు. 13వేల వేతనంతో ఎలా బతకాలని, సమస్యలను ఎవరి చెప్పుకోవాలని కాంగ్రెస్ సర్కార్‌ను ప్రశ్నించారు. యాప్‌లు ఎత్తివేయాలని, కనీస వేతనం అమలుచేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు.

నవతెలంగాణ-కంఠేశ్వర్

సమస్య పరిష్కరించమంటే అరెస్టు చేస్తారా?

మోర్తాడ్ మండల అంగన్వాడీ టీచర్ జ్యోతి



సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టరేట్‌కు వస్తే పోలీసులు అడ్డుకొని అరెస్టులు చేయడం సరికాదు. 35 సంవత్సరాలుగా 425 రూపాయలకు జీతంతో పనిచేస్తున్నాం. ఏ ప్రభుత్వం వచ్చినా ప్రతి పనిని అంగన్వాడీలతోనే చేయిస్తున్నారు. నిరసన తెలిపేందుకు వచ్చిన అంగన్వాడీలపై పోలీసులు, మహిళ పోలీసులతో అంగన్వాడీలపై విరుచుకుపడి గాజుల పగలగొట్టి, చీరలు లాగుతూ, జాకెట్లు చినిగేలా గుంజుకు వెళ్లడం తోసేయడం చేయి చేసుకుని పోలీసుల దౌర్జన్యం చేయడం సరికాదు. ఎంత బాధ ఉంటే సోమవారం ఉదయం నుండి రాత్రి వరకు నిరసన తెలిపి తెల్లవారుజామున మంగళవారం కలెక్టరేట్‌కు తమ సమస్యను తెలిపేందుకు వచ్చిన తమపై పోలీసులు ప్రవర్తించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం. నిరసన చేసే హక్కు కూడా మాకు లేదా.. మాతో ఓట్లు వేయించుకొని గద్దెక్కిన కాంగ్రెస్ సర్కార్ సమస్యలను పరిష్కరించకపోతే గద్దె దిగక తప్పదు. కుటుంబాలను, పిల్లలను వదిలి నిన్నటి నుంచి ధర్నా చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదా... ఏసీలలో పనిచేసే వారికి లక్షల్లో జీతాలు ఇస్తూ ఎండలో పనిచేస్తున్న మాకు 13వేల జీతం ఇస్తూ అన్ని రకాల పనులు చేయించుకున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించాలి. కనీస వేతనం ఇవ్వాలి. అరెస్టు చేసిన నాయకులను వెంటనే వదిలివేయాలి. లేనియెడల ఈ ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం.

దౌర్జన్యంగా అరెస్టు చేయడం సరికాదు

అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు దేవగంగు



తమ సమస్యను తెలియజేసేందుకు కలెక్టరేట్‌కు వచ్చిన అంగన్వాడీలను, అంగన్వాడి నాయకులను దౌర్జన్యంగా కొట్టి తట్టి అరెస్టు చేయడం సరికాదని అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు దేవగంగు మండిపడ్డారు. మా సమస్య ఎవరికీ చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. 13వేల రూపాయలతో మేము ఎలా బతకాలని అన్నారు. యాప్‌లు పనిచేయకపోవడం మా తప్పా.. అవి పని చేయకపోయినా మెమోలు ఇవ్వడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. యాప్‌లను ఎత్తివేయాలన్నారు. కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడం లేదని వాపోయారు. ఫొటో క్యాప్చర్ కూడా తీసేయాలని అన్నారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే పోరాటం ఇలాగే కొనసాగుతుందని హెచ్చరించారు.

మహిళలపై ఇంత దౌర్జమా?

అంగన్వాడి టీచర్ సునీత



10 నెలలుగా హౌస్ రెంట్లు లేక ఇబ్బందులు పడుతున్నాం, ఎండలో పని చేస్తున్నందున మే నెలలో సెలవులు ఇవ్వాలని పోరాటం చేస్తున్నామని అంగన్వాడి టీచర్ సునీత అన్నారు. 20 తారీకు వరకు జీతాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడం లేదు. కూరగాయల బిల్లులు రానే రావు. జీతంలో నుండే అన్ని పెట్టుకోవాల్సిన పరిస్థితి ఉంది. హౌస్ రెంట్, కరెంట్ బిల్లులు మేమే కట్టాలా. పోరాటం ద్వారా మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తున్నాం. పోలీసులు అడ్డుకొని జీపులలో ఎక్కించుకొని, మహిళా పోలీసులు మహిళలపై చేయి చేసుకొని లాక్కొని వెళ్లడంవల్ల మహిళల డ్రెస్సుల, చీరలు చినిగాయి. పోలీసులు దౌర్జన్యం చేయడం ఏంటి? సమస్యను చెప్పడానికి వస్తే పోలీసులు అడ్డుకొని జీపుల్లో ఎక్కించడం కరెక్ట్ కాదు. మహిళా పోలీసులు చీరలు, డ్రెస్‌లను గుంజడం సరికాదు. పోలీసుల దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

75 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు 75 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం మంగళవారం పట్టుకున్నారు. నిజామాబాద్ సిపి సాయిచైతన్య ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఏసీపీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, సిబ్బంది పక్కా సమాచారంతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొజ్జా కాలనీలో బొలెరో పిడిఎస్ రైస్ వెళుతుండగా పట్టుకున్నారు. 75 క్వింటాళ పిడిఎస్ రైస్ విలువ సుమారు గా 2,45వేలు ఉంటుందని, బియ్యంస్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ అంజయ్య తెలిపారు.

తెలంగాణలోని మాలలందరికీ చీకటి రోజు

- మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణలోని మాలలందరికీ చీకటి రోజు అని మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ కో కన్వీనర్ ఎడ్ల నాగరాజు అన్నారు. మంగళవారం నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించారని, అందులో ముఖ్యంగా తెలంగాణలోని మాల ప్రజా ప్రతినిధులు ఎస్సీ రిజర్వేషన్ స్థానాల్లో గెలుపొంది, ఎస్సీ వర్గీకరణని అడ్డుకోలేకపోయారని, వారి నిర్లక్ష్యం వల్లే నేడు ఎస్సీ వర్గీకరణ జరిగిందని అన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లు పాస్ కావడం తెలంగాణలోని మాలలందరికీ చీకటి రోజు అని, ఎస్సీ జనాభా ప్రాతిపదికన 18 శాతం రిజర్వేషన్ సాధించడం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు.

బార్ధాన్ కార్మికుల కూలీరేట్లను పెంచాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్



నినాదాలు చేస్తున్న నాయకులు, కార్మికులు

భార్దాన్ కార్మికుల కూలీరేట్లను వెంటనే పెంచాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో శ్రద్ధానంద్ గంజిలో గేటు వద్ద బార్ధాన్ కార్మికులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. మూడు సంవత్సరాలుగా జరిగిన ఒప్పందం ప్రకారమే వేతనాలు ఇస్తున్నామని అసోసియేషన్ నాయకులు చెప్తున్నారని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా బార్ధన్ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని. డిమాండ్ చేశారు. బార్ధన్ కార్మికులు కూలి రేట్లు పెంచమంటే పెంచకుండా బాల కార్మికులతో పనులను చేయించుకుంటున్నారని అన్నారు. అధికారులు పట్టించుకుని బాల కార్మికులతో పని చేయించుకుంటున్న యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని ఆ దుకాణాన్ని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం లేబర్ కార్యాలయం వద్ద లేబర్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. హమాలి చేయడానికి బెండలకు 10 రూపాయలు, చిన్న బార్ధన్ హమాలీ బెండలకు 9 రూపాయలు ఇవ్వాలని, బార్ధన్ కార్మికులకు గుర్తింపు కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాములు, జిల్లా కార్యదర్శి ఇమామ్, మేకుల విజయ్, గంగాధర్, రాజు, కేధరమ్మ, విజయ, సురేష్, అబ్దుల్, గంగాధర్, భారతి, కరుణ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐ కళాశాలలో ఎస్ఎఫ్ఐ కమిటీ ఎన్నిక





నవతెలంగాణ-కంఠేశ్వర్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఎస్ఎఫ్ఐ కమిటీ మంగళవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా వికాస్, కార్యదర్శిగా చరణ్‌ను ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి విగ్నేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలను అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా ఐటిఐ కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం కోసం హాస్టళ్లను నిర్మించాలని అన్నారు. కళాశాలలో ఉన్న ట్రేడ్లకు అధిక విధులను కేటాయించి అప్ గ్రేడ్ చేయాలని ప్రభుత్వానికి సూచించారు. డిజిల్ మెకానిక్, కోప, సోలార్, స్టెనోగ్రఫీ ఇలాంటి వాటితో పాటుగా అదనంగా కోర్సులను ఏర్పాటు ఏర్పాటుచేసి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను, ప్లేస్మెంట్లను ఇచ్చేటట్టుగా ప్రభుత్వం ఆలోచించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు రోహిత్, నరేష్, దత్త హరి, సంతోష్, రేవంత్, తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

- బస్తీ దవఖానను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి రాజశ్రీ

నవతెలంగాణ- ఆర్మూర్

మున్సిపల్ పరిధి మామిడిపల్లి బస్తీ దవఖానాను మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్, రికార్డులను పరిశీలించారు. వైద్య శాఖ అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని సిద్ధపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి చేపల వేటకు వెళ్లి వలకు కాలు ఇరుకోవడంతో మృతిచెందాడు. తోపారం బొర్రన్న(49) చేపలు పట్టి జీవనోపాధి సాగిస్తాడు. ఎప్పటిలాటే మంగళవారం పందిరి నాగేష్, తోపారం గంగాధర్‌తో కలిసి గ్రామచెరువులో చేపల వేటకు వెళ్లాడు. చేపలు పడుతున్న సమయంలో లోతట్టు ప్రాంతానికి వెళ్లినప్పుడు వల కాలుకు ఇరుక్కుపోవడంతో తప్పించుకోలేక నీళ్లలో మునిగి చనిపోయాడు. ఘటన ఆయిన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్టు ఎస్ఐ మహేష్ తెలిపారు. మృతుని అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్టు చెప్పారు.

జక్రాన్‌పల్లిలో ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని వైఎస్సార్ కాలనీ మస్జిద్‌లో రంజాన్ మైనార్టీ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు మంగళవారం నిర్వహించారు. మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ బుల్లెట్ అక్బర్‌ఖాన్, సదర్ నియామత్ అలీ మస్జిద్ ఇమామ్ రహమత్ అలీ, ముస్లింసోదరులు పాల్గొన్నారు .

హాస్టళ్లు తనిఖీ చేసిన మున్సిపల్ అధికారులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో నిజామాబాద్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పలు హాస్టల్లో తనిఖీ చేసి టాక్స్‌ను కట్టారో లేదో అడిగి తెలుసుకున్నారు. ఆస్తిపన్ను, వాణిజ్య లైసెన్స్, వినియోగదారు ఛార్జీల వసూళ్ల అంచనా, వసూలుకు సంబంధించి ఈ తనిఖీలు చేసినట్లు నిజామాబాద్ మున్సిపల్, కార్పొరేషన్ అధికారులు తెలిపారు.

నాయకుల అరెస్టులను ఖండిస్తున్నాం

- సీఐటీయూ నాయకులు ఈవీఎల్ నారాయణ

నవతెలంగాణ కంఠేశ్వర్

అంగన్వాడీల కలెక్టరేట్ ముట్టడిలో భాగంగా అరెస్ట్ అయిన సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, శంకర్ గౌడ్, నన్నేసాబ్‌ను నిజామాబాద్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఈ వి ఎల్ నారాయణ రూరల్ పోలీస్ స్టేషన్లో కలిసి పరామర్శించారు. అనంతరం అక్కడినుండి కలెక్టరేట్ చేరుకొని సంబంధిత పోలీసు అధికారులతో అరెస్టు చేసిన సిపిఎం,సిఐటియు నాయకులను విడుదల చేయాలని కోరారు. సంబంధిత పోలీసులు కలెక్టరేట్ నుండి అంగన్వాడీలను తీసుకువెళ్లాలని సూచించారు. ఇక్కడి నుంచి అందరు వెళ్తేనే నాయకులను విడుదల చేస్తామని లేనియెడల కేసులు చేస్తామని బెదిరించారు. ఈ సందర్భంగా ఈవీఎల్ నారాయణ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో తమ నిరసన తెలియజేస్తున్న సిపిఎం, సిఐటియు నాయకులను, అంగన్వాడీ టీచర్లను, అంగన్వాడి ఆయాలను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. పురుషులు మహిళలు అనే తేడా లేకుండా ఇష్టం ఉన్నట్లు పట్టుకొని లాక్కెళ్లడం సరైన పద్ధతి కాదని పోలీసులపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఈవిల్ నారాయణ హెచ్చరించారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-ముప్కాల్



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ

ముప్కాల్ 'గ్రామపరిరక్షణ సమితి' ఆధ్వర్యంలో మంగళవారం మార్కెట్ యార్డు స్థలంలో స్థానిక ఎస్ఐ వి.రజినీకాంత్ చేతులమీదుగా చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'గ్రామపరిరక్షణ సమితి' అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ,మండల ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభించినట్టు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి గైని సంజీవ్ థామస్, సమితి సభ్యులు కట్ట మహేష్, కంచు గంగాధర్, నాయకుడు కిషన్, శంకర్ పటేల్, టి.సాయన్న, గద్దల గంగారాం, మ్యాక శివ కుమార్, జ్ఞానేశ్వర్, కంచు విజయ్, కందుల శంకర్, జక్కుల రాము, ఆనంద్ గౌడ్, చెన్నూర్ సురేష్, ఓజా ప్రకాష్, జక్కుల శ్రీను, పి.శ్రీనివాస్, కట్ట సాయన్న, ప్రవీణ్, కత్తి రమేష్, వేంపల్లి సొసైటీ డైరెక్టర్ నేర బాబూరావు, మాజీ కో-అప్షన్ సభ్యులు మునిరోద్దీన్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

పది విద్యార్థులకు వీడ్కోలు

నవతెలంగాణ-ఏర్గట్ల



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

తొర్తి పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు, ఉపాధ్యాయులు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దశెంధర్ మాట్లాడుతూ.. విద్యార్థులు పదో తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకుని మంచి మార్కులు సాధించాలని కోరారు. ఇంటర్ లో కేవలం బైపీసీ,ఎంపీసీ గ్రూపులే కాకుండా వృత్తి విద్యా నైపుణ్య కోర్సులు ఎంచుకుంటే భవిష్యత్‌లో రాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందులో భాగంగా పదోతరగతి విద్యార్థులు నృత్యాలు,వివిధ సామాజిక నాటికలను ప్రదర్శించి అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరవింద్, సదానంద్, వినోద్, వెంకటేశ్వర్లు, మమత, మంజుల, రజిత, సంతోషి పాల్గొన్నారు.

5

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

బుధవారం | మార్చి 19, 2025 | www.navatelangana.com

డంపింగ్ యార్డ్‌లో చెత్తను కాల్చొద్దు



కార్యదర్శికి వినతినిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-వర్ని

మండలంలోని సత్యనారాయణపురంలో గత ప్రభుత్వం హయాంలో నిర్మాణం చేపట్టిన డంపింగ్ యార్డ్ గ్రామానికి దగ్గరగా ఉందని, అందులో చెత్తను కాల్చివేస్తే పొగ గ్రామంలోని ఇండ్లలోకి వస్తుందని, తద్వారా ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పంచాయతీ సెక్రెటరీకి వినతిపత్రాన్ని అందజేశారు. తడి చెత్త, పొడి చెత్తను వేరుచేసి దుర్వాసన రాకుండా, కాల్చకుండా కంపోస్ట్ ఎరువును తయారు చేయాలని తెలిపారు. అందుకు తగిన చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దామినేని నాగేశ్వర్‌రావు, నామాల జానకిరామయ్య, సత్యనారాయణ, గుళ్ళపల్లి వెంకన్న, రామావత్ నరేష్, మీరా భాయ్, ఓంకార్, యోహాను, త్యపాలా సాయిబాబు, మార్ని రాజేష్, కంది పోశెట్టి, విట్టల్, సురేష్, మాలిపటేల్ ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'ఎస్ఎస్‌వీ' పాఠశాలలో సిల్వర్ జూబ్లీ వేడుకలు



కరస్పాండెంట్ చిరంజీవి

నవతెలంగాణ-డొంకేశ్వర్

మండలంలోని తొండాకూర్ గ్రామంలోని ఎస్ఎస్‌వీ పాఠశాలలో సిల్వర్ జూబ్లీ వేడుకలను బుధవారం సాయంత్రం ఆరు గంటలకు నిర్వహిస్తున్నట్టు పాఠశాల కరస్పాండెంట్ జి.చిరంజీవి మంగళవారం తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డొంకేశ్వర్ ఎంఈవో రామక్రిష్ణ, గౌరవ అతిథులుగా ట్రస్మా రాష్ట్ర కోశాధికారి జయసింహాగౌడ్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు నిత్యానందం, ప్రత్యేక అతిథులుగా పలువురు హాజరు కానున్నట్టు పేర్కొన్నారు. తమ పాఠశాల విద్యార్థులకు చదువుతోపాటు మంచి క్రమశిక్షణ, సమాజం పట్ల బాధ్యతను నేర్పుతున్నామని వివరించారు. చదువుతో జీవితంలో ఏదైనా సాధించవచ్చన్న లక్ష్యంతో విద్యార్థులకు విద్యను అందిస్తున్నామని చెప్పారు. ఈ వేడుకలకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తప్పక హాజరై విజయవంతం చేయాలని కరస్పాండెంట్ చిరంజీవి కోరారు.

మిషన్ భగీరథ నీటి సరఫరాకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రభుత్వ మెడికల్ కళాశాలకు మిషన్ భగీరథ నీటి సరఫరాకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో మిషన్ భగీరథ, మెడికల్ కళాశాల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు శాశ్వత ప్రాతిపదికన మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, కళాశాలకు అవసరమైన నీటి సరఫరాకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ఈ వేసవి కాలంలో ప్రస్తుతం అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టల్‌లలో నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ రాజేంద్ర కుమార్, డిప్యూటీ ఈఈ నవీన్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శివప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జయప్రకాష్ పాల్గొన్నారు.

లింగంపేట్ తహసిల్దార్‌గా సురేష్



నవతెలంగాణ-లింగంపేట్

మండల తహసిల్దార్‌గా సురేష్ నియమితులయ్యారు. సురేష్ ఇదివరకు బిచ్కుంద మండల తహసిల్దార్‌గా పనిచేశారు. లింగంపేట్ మండల తహసీల్దార్‌గా ఉన్న రాజా నరేందర్ గౌడ్ పిట్లం మండలానికి బదిలీపై వెళ్లనున్నారు.

కళలకు మూలం హృదయాలోచనలే

- ప్రిన్సిపాల్ నంద్యాల గంగాకిషోర్

నవతెలంగాణ-మద్నూర్



కళోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు

హార్ట్‌తో గీసే చిత్రాలు ఆర్ట్ అని.. కళలకు మూలం హృదయాలోచనలేనని, కళకు ఏ భాషలేదని, విద్యార్థులు ప్రకృతిపరమైన కళలను చిత్రించాలని ప్రిన్సిపాల్ నందాల గంగాకిశోర్, ఆర్టు టీచర్ నరహరి ప్రసాద్, పద్యకవి బి.వెంకట్ అన్నారు. తెలంగాణ గురుకుల బాలుర విద్యాలయం జూనియర్ కళాశాలలో 5 నుండి 9వ తరగతి వరకు గల విద్యార్థులకు చిత్రాలపై మంగళవారం అవగాహనను కల్పించారు. అలాగే వార్షిక కళోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా చిత్రించిన, కాగితాలతో నిర్మాణం చేసిన, థర్మాకోల్‌తో బొమ్మలను తయారు చేసిన వివిధ కళాత్మక చిత్రాలను ప్రదర్శించారు. ప్రతిభా నైపుణ్యాలను ప్రతిబింబించే కళాత్మక చిత్రాలను ఆవిష్కరించారు. కంటికి కనబడేవన్ని కళలేనని, ప్రతి రంగంలో కళాకారులు ఉంటారని, ప్రపంచ వారసత్వ సంపదకు గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, అజంతా ఎల్లోరా గుహలు, హంపీ విజయనగరంలో శిల్పాలు హృదయాలను ఆకర్షిస్తాయని నందాల గంగాకిషోర్ అన్నారు. కళలు ఎన్నో రకాలుగా ఉంటాయని నరహరి ప్రసాద్ అన్నారు. సంస్కృతి, సంస్కారం, సాహిత్యం, చారిత్రకం, ఆధ్యాత్మికం, ప్రాచీనం, ఆధునికం, కళలు బహుళ ప్రాచుర్యం పొందాయని పద్యకవి బి.వెంకట్ అన్నారు. పావనమైన జల సెలయేరులు, సూర్యోదయము, సూర్యాస్తమయము చిత్రాలు మదిని దోచుకుంటాయని అన్నారు. ఉపాధ్యాయులు సుమన్, బి.వెంకట్, నరహరి ప్రసాద్, జే.గణేశ్, సుమన్, వేణుగోపాల్, సంతోష్, సమీనా, రాము, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని చిన్నఎక్లారా శివారు ప్రాంతంలో సోమవారం రాత్రి సమయంలో మట్టి తీసుకువెళ్లే ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి సుమారు 7:15 ప్రాంతంలో మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తా పడి డ్రైవర్‌పై నుండి వెళ్లడంతో దశరథ్ (25) అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య భాగ్యశ్రీ ఫిర్యాదు మేరకు శవ పంచనామా జరిపి పోస్టుమార్టం నిమిత్తం మద్నూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతునికి కుమారుడు ఉన్నారు.

కాలకృత్యాలకు వెళ్లి ఒకరు మృతి

నవతెలంగాణ-నిజాంసాగర్

నిజాంసాగర్ ప్రధాన కాలువలో పడి ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని బుర్గుల్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బుర్గుల్ గ్రామానికి చెందిన రామగళ్ళ దశరథ్ (37) అనే వ్యక్తి సోమవారం ఉదయం కాలకృత్యాల కోసం వెళ్లి ప్రధాన కాలువలో ప్రమాదవశాత్తు పడి గల్లంతయ్యాడు. అతని ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టగా మంగళవారం మృతదేహం లభించింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ ఎజాజ్ అరెస్ట్

నవతెలంగాణ-వర్ని

ఉస్మానియా విశ్వవిద్యాలయం వద్ద విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేయకుండా ప్రభుత్వం ఆంక్షలు పెట్టిందని.. ఆ విషయంలో బిఆర్ఎస్ విద్యార్థి సంఘం పిలుపు మేరకు పోరాటానికి సిద్ధపడిన విద్యార్థి నాయకులు ఏజాజ్‌ను వర్ని పోలీస్‌లు ముందస్తుగా మంగళవారం ఉదయం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏజాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేదని తెలిపారు. ప్రభుత్వం ఉస్మానియా విద్యాలయం పై పెట్టిన ఆంక్షలను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

నవతెలంగాణ-సదాశివనగర్

విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని పలువురు సూచించారు. మంగళవారం మండలంలోని ధర్మారావుపేట్ గ్రామంలో వీడ్కోలు పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని అన్నారు. పరీక్షలు రాసేటప్పుడు ఎటువంటి ఆందోళనకు గురికావొద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ తగినంత నిద్రపోవాలని అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా పరీక్షలు రాయాలని తెలిపారు 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పార్టీ ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు పదవ తరగతి తర్వాత ఏం చదవాలనేది ఒక పత్రాన్ని కూడా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సదాశివనగర్ మండల విద్యాధికారి యూసఫ్, కల్చరల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, భూంపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు ప్రమీల, ప్రాథమిక పాఠశాల అధ్యక్షురాలు గైని రేణుక, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదాశివ, ఉపాధ్యాయులు రాజాగౌడ్, సుకుణ, నిత్య జీవనత, అన్వర్ హుస్సేన్, దయానంద్, స్వామి, నరేందర్, జైపాల్‌రెడ్డి, కృష్ణకర్‌రావు, జాస్మిన్, చిన్నయ్య, విజయశ్రీ, శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలించిన ఎంపీడీవో నరేష్

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఆయా గ్రామాలలో జరుగుతున్న ఉపాధి పనులను మంగళవారం ఎంపీడీవో నరేష్ పరిశీలించారు. మండలంలోని పర్మల్ల గ్రామ సమీపంలో నర్సరీలను పరిశీలించారు. నర్సరీలో ఏ మొక్కలు పెంచుతున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. శెట్టిపల్లి సంగారెడ్డి గ్రామ సమీపంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి పని ప్రదేశాల్లో కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కూలీకి పని కల్పించాలన్నారు. ఎండలు తీవ్రమవుతున్న దృష్ట్యా ఉదయాన్నే పని ప్రదేశంలోకి కూలీలు చేరుకునేలా చూడాలన్నారు. ఈయన వెంట ఎంపీఓ మలహరి, క్షేత్ర సహాయకులు లక్ష్మణ్, సతీష్ కూలీలు పాల్గొన్నారు.


కష్టపడి చదివి జీవితంలో ఉన్నతస్థాయిని అధిరోహించాలి

నవతెలంగాణ-పిట్లం

విద్యార్థులు బాగా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిని అధిరోహించాలని మండల విద్యాశాఖ అధికారి దేవిసింగ్, మండల నోడల్ అధికారి రమణరావు, రాంపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, అనురాధ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలతో పాటు రాంపూర్, చిన్నకొడప్‌గల్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జరీనా బేగం, హనుమగౌడ్, సంతోష్‌రెడ్డి, ప్రమోద్ పాటిల్, శ్రీనివాస్, విట్టల్, సాయిబాబా, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నార్య సీఆర్పిలు హైమద్ పాషా, గోపాల్ సింగ్ ఠాగుర్, విట్టవ్వ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

నవతెలంగాణ-గాంధారి



ప్రింటర్‌ను బహూకరిస్తున్న దృశ్యం

మండలంలోని పొతంగల్ కలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.20,000 విలువచేసే ప్రింటర్‌ను జీవశాస్త్ర ఉపాధ్యాయులు గీత బహూకరించారు. వేల్పుల గీత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతంగల్ కాలన్‌లో పనిచేస్తూ స్పౌజ్ బదిలీలలో భాగంగా నిజామాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గన్నమనేని రంగారావు మాట్లాడుతూ విద్యార్థులకు సైన్సులో ప్రయోగాల ద్వారా శాస్త్రీయ పద్ధతిలో అద్భుతమైన బోధనను అందించడంతోపాటు పాఠశాల అభివృద్ధికి సహకరించిన గీత బదిలీపై వెళ్లడం పాఠశాలకు లోటుగా ఉందని, కానీ వారి సొంత జిల్లాకు వెళ్లినందుకు ఆనందపడుతున్నామని, బదిలీపై వెళ్తున్న సందర్భంలో కూడా పాఠశాలకు ప్రింటర్ లేదని ప్రింటర్ బహకరించిన వారి మంచి గుణానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ వడ్ల బాలరాజ్, విట్టల్‌రెడ్డి, విడిసి చైర్మన్ మహిపాల్‌రెడ్డి ఉపాధ్యాయురాలు గీతను సన్మానించి అభినందనలు తెలియజేశారు.

సాటాపూర్ రామాలయానికి హారతి మిషన్ (గంట) విరాళం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ గ్రామంలోని రామాలయానికి ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు చిన్నోళ్ల రాకేష్ హారతి మిషన్ (గంట) వస్తు రూపేనా అందజేసినట్టు రామాలయ కమిటీ చైర్మన్ లచ్చేవార్ నితీన్ తెలిపారు. రామాలయ కమిటీ తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు చంద్రశేఖర్, సాయిలు, మేక సంతోష్, డైరెక్టర్ సాయిల్, గోసాం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ సాధించేవరకూ ఉద్యమం

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఎడపల్లి : ఎస్సీ వర్గీకరణ సాధించేవరకూ ఉద్యమం చేపడతామని ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్‌పి అనుబంధ సంఘాల నాయకులు తెలిపారు. మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన రిలే నిరసన దీక్షలు మంగళవారం 6వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నిరాహార దీక్ష శిబిరాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్లు సందర్శించి వారికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట స్వామి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చట్టభద్దత కల్పించాలన్నారు. ఎస్సీ వర్గీకరణ ఏబిసిడిలుగా వర్గీకరించి మాదిగలకు, మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలన్నారు. అనంతరం లసింగారి భూమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు గంధమాల నాగభూషణం మాదిగ దీక్ష శిబిరాన్ని సందర్శించారు. పిల్లన గోయి సావిత్రి, పేరవాలి నాగభూషణం, మండల ప్రధాన కార్యదర్శి తాడెం అబ్బయ్య, మాదిగ మండల ప్రధాన కార్యదర్శి కొండ్ర పాండు, సీనియర్ నాయకులు, గంగవ్వ విజయ్, దండు గంగవ్వ తదితరులు పాల్గొన్నారు.

ఆరో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

కామారెడ్డి : కామారెడ్డిలో మున్సిపల్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారం నాటికి ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నిరసన దీక్షలను చేస్తున్నామని, ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని, ఎస్సీలను ఏబిసిడి వర్గాలుగా విభజించాలని కోరుతూ తీర్పునిచ్చిందన్నారు. ఎమ్మార్పీఎస్ చేసిన 35 ఏళ్ల పోరాటం న్యాయమైనదని.. సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బట్టు వెంకట రాములు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంఆర్పిఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి, పొట్టి గాని శంకర్, లక్ష్మణ్, మెట్టు బాలరాజు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొత్తూరు సాయిలు, మెట్టు రాములు, సురేష్, నాగరాజు, సత్తయ్య, పద్మ, రాజ్ దీక్షల్లో పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ దీక్షలకు మద్దతు..

రెంజల్ : ఎస్సీ వర్గీకరణ చట్టబద్దత కల్పించేంతవరకు ఎలాంటి ఉద్యోగ నియామకాలను చేపట్టవద్దని గత తొమ్మిది రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న నాయకులకు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లస్మిగారి భూమయ్య సంఘీభావం తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణపై తాము చేసిన పోరాటం చివరికి ఫలించిందని పేర్కొన్నారు. దానిని మాదిగ, మాదిగ ఉప కులాలకు వర్తింపచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు నిరాహార దీక్షలను కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బండారి పోశెట్టి, మండలాధ్యక్షులు కిన్నెర మోహన్, సంజు, ప్రధాన కార్యదర్శి సాకిన్ గారి సాయిలు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-విలేకరుల బృందం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చైర్మన్

నాగిరెడ్డిపేట్ : మండలంలోని వెంకంపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి ప్రారంభించారు. 15 లక్షలతో ఈ సీసీ రోడ్డు నిర్మాణం పనులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పోచారం గ్రామంలో నిర్మాణ పనులు పరిశీలన..

మండలంలోని పోచారం గ్రామంలో నిర్మించిన సిసి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం పంచాయతీరాజ్ డిఈ గిరి పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీరాజ్ ఏఈ పిచ్చయ్య, ఎంపీడీవో ప్రభాకర్ చారి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కిరణ్ ఉన్నారు.

రెంజల్ : మండలంలోని బోర్గం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సీసీ రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. గ్రామానికి బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి రూ.8లక్షల నిధులను మంజూరు చేయించగా ఆ పనులను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.నాగభూషణంరెడ్డి, మాజీ మండలాధ్యక్షులు జి.సాయిరెడ్డి, కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు కార్తీక్ యాదవ్, సొసైటీ చైర్మన్ మొయినుద్దీన్, ఓబీసీ మండలాధ్యక్షులు లచ్చేవార్ నితీన్, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ కురుమే శ్రీనివాస్, సాయిబాబాగౌడ్, యూత్ అధ్యక్షులు గైని కిరణ్, గ్రామ అధ్యక్షులు చీరడి రవి, మాజీ పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ అబ్బొల్ల శ్రీకాంత్, శివకుమార్, చిన్నోల రాకేష్, సంతోష్, హనుమంత్‌రెడ్డి, మేత్రి రాజు, అమీర్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ కోసం నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-రామారెడ్డి

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచాలని, అధికారంలోకి వస్తే గొర్రెల పెంపకం దారులందరికీ రెండు లక్షల నగదు బదిలీ చేస్తామని ఇచ్చిన మాటను అమలు చేస్తూ బడ్జెట్లో గొర్రెల పంపిణీకి నిధులు కేటాయించాలని మంగళవారం కురుమ యువ చైతన్య సమితి వ్యవస్థాపక సభ్యులు చెలిమేటి గంగాధర్ కురుమ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గొర్రెల పెంపకం దారుకు, గొర్రెలకు బీమా కల్పించాలని, 50 సంవత్సరాలు దాటిన కురుమలకు రూ.5000 పింఛన్ ఇవ్వాలని, మేత కోసం ప్రతి గ్రామంలో 20 ఎకరాల ప్రభుత్వ భూముల్లో గడ్డి పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దోమకొండ

ఉపాధి హామీ పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని ముత్యంపేట్, చింతమనుపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ, నర్సరీ పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. గ్రామాలలోని నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు కల్పించాలని పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. అనంతరం ఉపాధిహామీ పథకంలో భాగంగా పశువుల షెడ్డు, పౌల్ట్రీ ఫార్మ్ నిర్మాణం కోసం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని జ్యోతి, ఏపీవో రజని, టెక్నికల్ అసిస్టెంట్లు లింగం, రాజేశ్వర్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.


ఆరోగ్య మహిళలో వైద్య పరీక్షలు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఎర్రపహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళలో భాగంగా మంగళవారం పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారిని అర్జున్ నజీరా తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. దీర్ఘకాలిక సమస్యలున్న మహిళలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనారోగ్య సమస్య తీవ్రంగా ఉన్న వారికి రక్త పరీక్షలు జరిపి డయాగ్నొస్టిక్‌కు పంపామన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయ కమిటీ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-దోమకొండ




నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకరణ

మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో, ముదిరాజ్ కుల సభ్యులు సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. నూతన పెద్దమ్మ ఆలయ కమిటీ, కార్యవర్గం సభ్యులను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పున్న లక్ష్మణ్, నూతన పెద్దమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులుగా నాగారపు ఎల్లయ్య, ఉపాధ్యక్షులుగా అబ్రబోయిన పురుషోత్తం, సెక్రెటరీ అబ్రబోయిన రాజేందర్, కోశాధికారిగా గంప సంతోష్ కుమార్, ఉప కార్యదర్శిగా బట్టు రాజును, సలహాదారుగా కామిండ్ల కృష్ణ, డైరెక్టర్లను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పెద్దమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారాపు ఎల్లయ్య మాట్లాడుతూ.. పెద్దమ్మ ఆలయ అభివృద్ధి కోసం, తన వంతు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ముదిరాజ్ కులస్తులను బీసీ-డీ గ్రూపులో నుండి బీసీ-ఏ గ్రూపులోకి మార్చాలని, పెద్దమ్మ ఆలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సభ్యులు గాండ్ల రాములు, అబ్రబోయిన స్వామి, అబ్రబోయిన పెద్ద బాలయ్య, బోయిన సత్యం, అబ్రబోయిన రాజు, కడారి రమేష్, నాగరపు రాములు, ముదిరాజ్ కుల సభ్యులు పాల్గొన్నారు.

ఆర్‌కే డిగ్రీ అండ్ పీజీ కాలేజ్‌లో జేసీఐ స్ఫూర్తి ఆధ్వర్యంలో శిక్షణ

నవతెలంగాణ-కామారెడ్డి



ఆర్‌కే డిగ్రీ అండ్ పీజీ కాలేజ్‌లో జేసీఐ స్ఫూర్తి నిర్వహించిన ఎఫెక్టివ్ పబ్లిక్ స్పీకింగ్ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థులకు ప్రసంగ నైపుణ్యాలను మెరుగు పరచడం, భవిష్యత్తు ఉద్యోగ అవకాశాల కోసం వేదిక భయాన్ని దూరం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్‌కే గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ సీఈఓ డా.ఎం.జైపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రొఫెషనల్ జీవితంలో సమర్థమైన కమ్యూనికేషన్ ప్రాముఖ్యతను వివరించారు. జేసీఐ స్ఫూర్తి అధ్యక్షురాలు వజ్జ నవనీత, జోన్ ట్రైనర్ నారాపురం రాజు, జేసీఐ ఉపాధ్యక్షుడు మర్రి సదాశివరెడ్డి, ఆర్‌కే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సైదయ్య, ఎస్ఆర్‌కే కళాశాల ప్రిన్సిపాల్ దత్తాద్రి, అకాడమిక్ డీన్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి పోలీస్ స్టేషన్లో స్వీపర్‌గా పనిచేసి మృతి చెందిన బాధిత కుటుంబానికి మంగళవారం ఆర్థికసాయం అందజేసినట్టు స్థానిక ఎస్సై తెలిపారు. 2016 సంవత్సరంలో ఎస్సై కె.నాగరాజు విధుల్లో ఉన్న సమయంలో బట్టు లక్ష్మి స్వీపర్‌గా పని చేసిందని అనారోగ్యంతో గత నెల 28వ తేదీన అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎస్సై మృతురాలి కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం అందించాలని స్థానిక పోలీసులకు పంపడంతో మంగళవారం మృతురాలి భర్త బట్టు పోచయ్యకు అందజేసినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సిడీసీ చైర్మన్ మద్ది మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబీర్ శ్యామ్ రావు, గాంధారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.